మన సమగ్ర

# ప్రజావాణి

తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY



Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph: 9440032006



| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 22.04.2026 | సంపుటి : 01 | సంచిక : 106 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 22.04.2026 | Volume : 01 | Issue : 106 | Pages : 12 | Cost : 2/- |


# ప్రధాని మోదీ ఓ ఉగ్రవాది..

**కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు**



**చెన్నై,21** : ప్రధాని మోదీ ఓ ఉగ్రవాది అని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయితే ఆయన ప్రత్యర్థులను బెదిరించి, భయపెడతారని.. ఆ అర్థంలోనే ఆ పదం వాడానని తన వాఖ్యలపై వివరణ ఇచ్చారు. సోమవారం చెన్నైలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.బీజేపీతో ఏఐఏడీఎంకే పొత్తు పెట్టుకోవడం గురించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'వాళ్లు ఎలా మోదీతో కలుస్తారు? ఆయనొక ఉగ్రవాది. ఆయనకు సమానత్వంపై

మిగతా2లో...

# రూల్ ఆఫ్ లాకు లోబడి సేవలు

## - సివిల్ సర్వెంట్స్‌కు సిఎస్ సూచనలు



**అమరావతి,ఏప్రిల్ 21** : సివిల్ సర్వెంట్స్ రూల్ ఆఫ్ లాకు లోబడి సేవలు అందించేందుకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో 18వ సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సీఎస్ మాట్లాడుతూ..సివిల్ సర్వెంట్‌లు ఎల్లప్పుడూ ఆదర్శవంతంగా ఉండాలని అన్నారు. నిరంతరం విజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతను అలవర్చుకోవాలని సూచించారు. భారతదేశ పరిపాలన వ్యవస్థకు సివిల్ సర్వెంట్లు వెన్నెముక వంటివారని

మిగతా2లో...

## తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

**రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు వెల్లడి**



**హైదరాబాద్,ఏప్రిల్ 21** : తెలంగాణకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన మేరకు చేయూతను ఇస్తోందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.12 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. అలాగే గత రెండేళ్లలో రూ. లక్ష యాభై వేల కోట్లు రాష్ట్రానికి ఇచ్చిందని ఆయన వివరించారు. దీనిపై

మిగతా2లో...

# ఔను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా...

**కెసిఆర్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసు**

**హుందాగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిది**

**కావాలనే కెసిఆర్ సభరోజు సభ పెట్టారు**

**కురచ బుద్ధి చాటుకున్న రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్ 21** : బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే ఢిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనే ందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరపున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరపున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీలో

మిగతా2లో...



## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

**నార్వే బృందంతో మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,ఏప్రిల్ 21** : తెలంగాణలో పెట్టుబడుల కోసం నార్వే కంపెనీలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే ప్రతినిధులు ఈరోజు మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యారు. మే ఎలిన్ స్టెనర్

మిగతా2లో...

## తెలంగాణకు 8 కొత్త రైళ్లు



**హైదరాబాద్,ఏప్రిల్ 21** : రైల్వే మంత్రిత్వ శాఖ తెలంగాణకు ఎనిమిది కొత్త రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్‌లోని కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి స్టేషన్ల నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా ఈ కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. హైదరాబాద్ నుంచి ఈ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లు భువనేశ్వర్, తిరుచానూరు, తిరుపతి, శ్రీ గంగానగర్, జైపూర్ వంటి ముఖ్యమైన నగరాలకు కనెక్టివిటీని పెంచుతాయని, దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కాగా, ఈ రైళ్లు మే నుంచి జూలై మధ్య దశల వారీగా ప్రారంభం అవుతాయి. రైళ్లన్నీ వారానికి ఒకసారి నడుస్తాయి. కాగా, తెలంగాణకు ఎనిమిది రైళ్లను కేటాయించినందుకు ప్రధాని మోదీకి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రైవేట్ పరం చేసే యత్నాలను అడ్డుకుంటాం
- ప్రజలు సమస్యల్లో ఉంటే సభలతో కాలయాపనా..?
- 25న రాజకీయ శక్తిగా ముందుకు రాబోతున్నాం
- జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్ 21:** ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికులంటే లెక్కలేనితనంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు. ఆర్‌టిసిలో కార్మికులు లేకుండా చేసి సంస్థను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమ్మెకు

మిగతా2లో...

## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

**కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,ఏప్రిల్ 21** భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పుకొచ్చారు. ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భూభారతి పోర్టల్ రైతులకు భద్రత, కుటుంబాలకు నమ్మకమని తెలిపారు.

మిగతా2లో...



## 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ భవన్‌లోనే సమావేశాలు**

**తాజా రాజకీయ పరిణాలపై చర్చించే ఛాన్స్**

**హైదరాబాద్,ఏప్రిల్ 21** : భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం, రజతోత్సవాల ముగింపు కార్యక్రమాలకు సిద్దం అవుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు

మిగతా2లో...

## సమ్మె ఆలోచన విరమించండి

**చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే**

**ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి**

**విభజనపై ఎంపి తేజస్వీ వ్యాఖ్యలపై చంద్రబాబుకు లేఖ**



## మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

2లో

బుధవారం, ఏప్రిల్ 22, 2026

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# ఔను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా...

(మొదటి పేజీ తరువాయి)

రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారని హరీశ్‌రావు అన్నారు. నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికే కాంగ్రెస్ సభ పెట్టడంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుందని సెటైర్లు వేశారు. కేసీఆర్ స్థాయి ఏంటో, రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. కానీ రేవంత్ పదేపదే క ఎసిఆర్ పేరు ఎత్తడం, ఆయనకున్న భయాన్ని గుర్తు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ ఇప్పటికైనా హుందాగా మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో కనీసం డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు. మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని సూచించారు.

కేసీఆర్ సభకు పోటీగా సీఎం రేవంత్ రెడ్డి నిన్న సభ పెట్టి తన కురచ బుద్ది బయట పెట్టుకున్నాడని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభను ముందుగానే నిర్ణయించామని.. కానీ సంకుచిత మనస్తత్వంతో రేవంత్ రెడ్డి పోటీగా సభ పెట్టారని అన్నారు. కేసీఆర్ మాట్లాడే సమయానికి మైక్ పట్టుకున్నాడని విమర్శించారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. సోషల్‌మీడియాలో కేసీఆర్ ప్రసంగాన్ని 36లక్షల మంది లైవ్ చూశారని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కనీసం 4 లక్షల మంది కూడా చూడలేదని అన్నారు. కాంగ్రెస్ అఫిషియల్ సైట్‌లో కేవలం 54 మంది చూశారని పేర్కొన్నారు. రేవంత్ స్థాయి ప్రజలకు అర్థమైందని అన్నారు. ఇప్పటికైనా నీ స్థాయి తెలుసుకో అని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. కేసీఆర్ ప్రసంగం అంతా హుందాగా ఉందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ రేవంత్ రెడ్డి పేరు కూడా తీయలేదని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి ఎంతో ఫ్రస్టేషన్‌తో మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రసంగం స్ట్రీట్ మెన్ కంటే ఘోరంగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి స్పీచ్‌ను ప్రజలు చూడలేదంటేనే స్టేట్ మూడ్ తెలిసిపోయిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సూచనలు పాటించి.. రెండున్నరేళ్లలోనైనా సరిగ్గా పనిచేస్తే కనీసం డిపాజిట్లు అయినా దక్కుతాయని అన్నారు. కేసీఆర్ వ్యాఖ్యలను బాధ్యతగా తీసుకుంటే బాగుంటుందని అన్నారు.

# మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

## ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియ ఏదీ

## ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్ధతు ప్రకటించాయని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజులవు తున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపక పోవడం విచారకరమన్నారు. 22 నుంచి తలపెట్టిన సమ్మెపై ఆర్టీసీ జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడా రు. సమ్మె కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమ్మెపై జోక్యం చేసుకోవాలి. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన పక్రియ ఇప్పటికీ మొదలుపెట్టలేదు. కాలయాపన కోసమే విలీన కమిటీ వేశారు. నష్టాల్లో ఉన్న మెట్రోను ప్రభుత్వపరం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీని మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోతే.. మూసీ అభివృద్ధి ఎలా చేస్తున్నారు.. ఎలక్ట్రికల్ బస్సులతో ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఆర్టీసీని హైదరాబాద్‌లో లేకుండా చేయాలని ప్రయత్నిస్తు న్నారు. ఆర్టీసీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొనాలి. ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతోందని జేఏసీ ఛైర్మన్ వెంకన్న హెచ్చరించారు. సమ్మె ప్రారంభం అవుతున్నా.. ఇప్పటి వరకు ఆర్టీసీ అధికా రులు, ప్రభుత్వం మమ్మల్ని చర్చలకు పిలవలేదని.. సమ్మె నివారణ కోసం కనీస చర్యలు తీసుకోవటం లేదన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయాలని అడుగుతున్న పట్టించుకోలేదని.. అధికారం లోని కాంగ్రెస్ పార్టీ.. తన మేనిఫెస్టో లో ఈ అంశాన్ని పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తప్పని పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామన్నారు. ఇవి బస్సులు తీసుకొస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్ డిపోల్లో ఉన్న ఉద్యోగులను జిల్లాలకు పంపే ప్రయత్నం చేస్తుందని.. ఆర్టీసీని నిర్వీ ర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలో భాగంగానే ఇస్తున్నారని విమర్శించారు జేఏసీ చైర్మన్ వెంకన్న. సమ్మె చేయ కుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఎవరు భయపడొద్దని.. కార్మికులు అంద రూ సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారంటూ స్పష్టం చేశారాయన. కాలయాపన కోసమే కమిటీ అంటున్నా రని.. మెట్రో రైల్ వ్యవస్థను వెంటనే విలీనం చేసిన ప్రభుత్వం.. ఆర్టీసీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు.. చర్చలకు వెళ్లటానికి జేఏసీ సిద్ధంగా ఉందని వెల్లడించారు.

# 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో రజతోత్సవ సంబరాల ముగింపు సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, సంస్థాగతంగా పార్టీని బలపరిచే అంశాలపై గులాబీ బాస్ మార్గనిర్దేశర చేయనున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొత్త సమీకరణాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన వ్యూహాన్ని పునర్నిర్మించుకునే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సమావేశం భవిష్యత్తు ఎన్నికల వ్యూహాలు, ప్రజల్లో తిరిగి బలం పెంపొందించుకోవడం, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడంపై దృష్టి సారించనుంది. బీఆర్ఎస్ ప్రస్తుతం తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి ప్రయత్నిస్తోంది. గ్రామస్థాయి నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం పెంచడం, యువతను ఆకర్షించడం, పాత సభ్యత్వాలను తిరిగి క్రియాశీలం చేయడం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రానునట్లు సమాచారం. ఈ నెల 27వ తేదీన తెలంగాణ భవన్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ ముగింపు సమావేశం పార్టీ భవిష్యత్తు దిశను నిర్ణయించే కీలక ఘట్టమని కేడర్ భావిస్తోంది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం ద్వారా గులాబీ పార్టీ తన రాజకీయ వ్యూహాలను పునరుద్ధరించుకునే అవకాశం ఉంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణంపై గులాబీ కేడర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడం, కొత్త కమిటీల ఏర్పాటు, నాయకత్వ బాధ్యతల పునర్వ్యవస్థీకరణపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త వ్యూహాలు రూపొందించనున్నట్లు సమాచారం.

ఈ సమావేశానికి బీఆర్ఎస్ కీలక నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్లు పాల్గొననున్నారు. ఈ సమావేశం ద్వారా పార్టీ అంతర్గత సమన్వయాన్ని బలోపేతం చేయడమే కాకుండా, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కేసీఆర్ సమగ్ర సమీక్ష చేయనున్నారు.

# సమ్మె ఆలోచన విరమించండి



**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** టీజీఎస్‌ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి వద్దని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొనడం పట్ల పొన్నం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం అని లేఖలో పొన్నం పేర్కొన్నారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# ప్రధాని మోదీ ఓ ఉగ్రవాది..

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం లేదు. ఆయన పార్టీ సమానత్వాన్ని, న్యాయాన్ని నమ్మదు. వీళ్లు వెళ్లి వాళ్లతో కలుస్తున్నారు. దానర్థం ప్రజాస్వామ్యాన్ని వాళ్లు బలహీనపరుస్తున్నారనే' అని ఖర్గే ధ్వజమెత్తారు.

# రూల్ ఆఫ్ లాకు లోబడి సేవలు

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు.. వీరి అంకితభావాన్ని, నిరంతర కృషిని గౌరవిస్తూ ప్రతి ఏడాది ఏప్రిల్ 21న జాతీయ పౌర సేవల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే అధికారులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని సీఎస్ పేర్కొన్నారు.

# తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

తాను చర్చకు సిద్ధమని ప్రకటించారు. అందుకు మీరు సిద్ధమా అంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సవాల్ విసిరారు. ఈ అంశంపై మీరు ఇద్దరు ఎక్కడికి వచ్చినా తాను చర్చకు సిద్ధమన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించి చెబితే తాను సైతం చర్చకు సిద్ధమని కుండబద్దలు కొడతానన్నారు. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తమ వద్ద రాయబారాలు నడపడం లేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి.. ఆ పార్టీ నేతల వద్ద మోకరిల్లుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం సీబీఐకి ఇవ్వమంటే.. నాణ్యత లేని బ్యారేజీలను మాత్రమే సీబీఐకి అప్పగించారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. దీనిని కాళేశ్వరం మొత్తం మీద సీబీఐ విచారణ అంటే ఎలా? అంటూ ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు కాదు.. గత పదేళ్లలో టీఆర్ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ అక్రమ మీటర్లు వేసి రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకే సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు సమావేశాలు పెట్టినట్లుగా ఉందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు పేర్కొన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌పై నేడు తీర్పు

**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై ఏర్పాటు చేసిన కమిషన్‌కు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక తీర్పు ఇవ్వనుంది. ఈ కమిషన్‌ను సవాల్ చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ ఘోష్ నేతృత్వంలోని కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ వారు కోర్టును ఆశ్రయించారు. ఇదిలా ఉండగా, కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకూ డదని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో నేడు వెలువడే తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసులో కోర్టు తీసుకునే నిర్ణయం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన తదుపరి పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

నేతృత్వంలో హై లెవల్ డెలిగేషన్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రితో వారు చర్చించారు. 'తెలంగాణ-నార్వే' ద్వైపాక్షిక సహకారంపై కీలక చర్చలు జరిగాయి. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో అనుకూల విధానాలు ఉన్నాయని తెలిపారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఏఐ, ÷-లకైమేట్ టెక్, హెల్త్ టెక్ రంగాల్లో కలసి పని చేసేందుకు రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. 'తెలంగాణ-నార్వే వర్కింగ్ గ్రూప్' ఏర్పాటు ప్రతిపాదనపై కూడా చర్చించారు. పెట్టుబడులకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి నార్వే సిద్ధమని రాయబారి వెల్లడించారు.ద

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

దిగిన ఆర్టిజన్లను బెదిరించి విధుల్లో చేరేలా ఒత్తిడి చేశారని అన్నారు. ప్రజలందరూ సమస్యల్లో ఉంటే అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయని మండిపడ్డారు. కార్మికులంటే ఈ ప్రభుత్వానికి లెక్కలేదని అన్నారు. ఆర్టిసిని ప్రైవేటుపరం చేసే కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరిచారు. వెంటనే ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని కవిత డిమాండ్ చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం, ప్రతిపక్షం సభలు పెట్టాయంటూ మండిపడ్డారు. ప్రతిపక్షం ఉట్టికథలు చెబితే.. ప్రభుత్వం పిట్టకథలు చెప్పిందంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సభలో బీజేపీపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడలేదని జాగృతి అధ్యక్షురాలు నిలదీశారు. వెయ్యి ఏళ్లైనా బీఆర్ఎస్ మారదని కవిత వ్యాఖ్యానించారు. గుంటనక్క నిన్న ఢిల్లీ వెళ్లి ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిసిందన్నారు. ప్రాజెక్ట్‌ల్లో అవినీతి నుంచి బయటపడేందుకు ఆర్ఎస్ఎస్‌తో చర్చలు జరిపారంటూ కవిత ఆరోపించారు. ఈనెల 25న తెలంగాణ రాజకీయాల్లోకి నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని, ప్రజలందరికీ ఈ వేదిక నుంచి ఆహ్వానం పలుకుతు న్నామని చెప్పారు. పార్టీ ఆవిర్భావ సభకు సిరిసిల్ల నుంచి పార్టీ కార్యకర్తలు మంగళవారం పాదయాత్రగా బయలుదేరారని తెలిపారు. తమ పార్టీ ఆవిర్భావ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చే క్యాడర్ వాహనాలకు ఎలాంటి ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దని పోలీసులు, అధికార యంత్రాంగాన్ని కోరారు.

# భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వంలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఐదు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలవుతోందని చెప్పుకొచ్చారు. ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలు ఒకే ఎ÷-లాట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చామని తెలిపారు. దేశానికి ఆదర్శంగా భూభారతి పోర్టల్ ఉంటుందని వ్యాఖ్యానించారు. కూసుమంచిలో చారిత్రాత్మకంగా తొలి నమోదు చేశామని వివరించారు. రైతు భూమి హక్కులకు ఓ స్పష్టత ఇచ్చామని.. సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పుకొచ్చారు. సర్వే మ్యాప్‌తో యాజమాన్యంపై ఎలాంటి సందేహం లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆధునాతన టెక్నాలజీతో ఖచ్చితమైన భూసర్వేలు చేపడతామని.. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డిపై అవాస్తవాల ప్రకటన

## 95శాతం ప్రాజెక్టు పూర్తయినట్లు రుజువు చేస్తే రాజీనామా: మంత్రి

**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు సంబంధించి బీఆర్ఎస్ నేతలకు మంత్రి వాకిటి శ్రీహరి సవాల్ విసిరారు. మంగళవారం మంత్రి మాట్లాడుతూ... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 95 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని అన్నారు. నిరూపిస్తే ఇక్కడి నుంచి వెళ్లి ఇప్పుడే రాజీనామాకు సిద్ధమని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాదు రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఇంకా భ్రమల్లో ఉన్నారని.. ఆయన మాటలకు విశ్వసనీయత లేదని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉందని మంత్రి తెలిపారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ధ్యేయం..

- మేడేపల్లి సొసైటీ అధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**మధిర ఆర్ సి మన ప్రజావాణి ఏప్రిల్ 21:** ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ప్రారంభించారు..తెలంగాణలో రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ధ్యేయమని రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు..రైతు పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు..ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుంది అన్నారు..రైతన్నలు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల ద్వారానే గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు..రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చలకాయల వీరభద్రం,మాత్కేపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ పర్సాగాని తిరుపతిరావు,సర్పంచ్ చెరుకుపల్లి జగన్నాధం,సొసైటీ మాజీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు, మేడేపల్లి మాజీ సర్పంచ్ సామినేని రమేష్ ఉప సర్పంచ్ రాంబాబు కొలకపాంగు మాధవరావు భయం శ్రీను బిక్షం శ్రీనివాసరావు పసుపులేటి దేవేందర్,మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు..





# బొమ్మనపల్లి అంగన్వాడీలో 'పోషణ పక్వాడ' అవగాహన కార్యక్రమం



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురు మామిడి):** చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా బొమ్మనపల్లి అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ పక్వాడ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ (ICDS) సూపర్‌వైజర్ ఇస్రాత్ సుల్తానా ముఖ్య అతిథిగా హాజరై, తల్లులకు మరియు చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లల ఎదుగుదలలో మొదటి ఐదు సంవత్సరాలు అత్యంత కీలకమని తెలిపారు. 0 నుండి 5 ఏళ్ల వయస్సులో శారీరక పెరుగుదలతో పాటు మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందని, ఈ సమయంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించడం వల్ల వారు మేధావులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. నేటి కాలంలో చిన్న పిల్లలు మొబైల్ ఫోన్లకు అలవాటు పడటం వల్ల కలిగే మానసిక, శారీరక దుష్ప్రభావాల గురించి తల్లులను హెచ్చరించారు. ఫోన్లకు బదులుగా పిల్లలకు కథలు చెప్పడం, ఆటపాటల ద్వారా వారిలో సృజనాత్మకతను పెంచాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని, 'పంఖుడి' వెబ్‌సైట్ ద్వారా విరాళాలు అందించి సహకరించాలని కోరారు. ముందస్తు ప్రాథమిక విద్య (ECCE) పూర్తి చేసుకున్న చిన్నారుల కోసం ప్రత్యేకంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ దుస్తుల్లో మెరిసిపోతున్న చిన్నారులను చూసి తల్లులు మురిసిపోయారు. పిల్లలతో కథలు చెప్పిస్తూ వారిలోని ప్రతిభను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, స్కూల్ హెడ్‌మాస్టర్ విక్రమ్, పోషణ అభియాన్ బీసీ ప్రణీత, మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత, అంగన్వాడీ టీచర్లు మరియు తల్లులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ...

- రైతులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలి..
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్.






**బూర్గంపహాడ్/మన ప్రజావాణి (ఏప్రిల్ 21):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారంలో భాగంగా మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ అంకిత్ బూర్గంపహాడ్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, విద్యా కార్యక్రమాల అమలు, పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్, డ్రాయింగ్ పోటీలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని, మరింత విస్తృతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు తదితర సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని సదుపాయాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల కిచెన్ షెడ్‌ను పరిశీలించి, మెనూ ప్రకారం పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తాజా కూరగాయల వినియోగం, ఆహార తయారీ, వడ్డింపులో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అలాగే పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలపై కూడా ఆరా తీశారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. అనంతరం బూర్గంపహాడ్ వ్యవసాయ కమిటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించి, మాయిశ్చర్ మీటర్ ద్వారా తేమ శాతాన్ని తనిఖీ చేశారు. ధాన్యం నాణ్యత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పురోగతి, పెండింగ్ ధాన్యం వివరాలు తెలుసుకుని, సన్న, దొడ్డు రకం ధాన్యాల కొనుగోలుకు వేర్వేరు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని, లైటింగ్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని అధికారులను ఆదేశించారు. పి.ఆర్--126 దొడ్డు రకం ధాన్యం నాణ్యతపై రైతులు వ్యక్తం చేసిన సందేహాలపై వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి, పిన్‌పాయింట్ డ్యామేజ్ సమస్యపై పూర్తి వివరాలు సేకరించి ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో స్పష్టత తీసుకువచ్చి రైతులకు నష్టం కలగకుండా చూడాలని తెలిపారు ప్రతి రైతు వద్ద ఉన్న చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని, ఎవరూ నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు రిజిస్టర్, రసీదు పుస్తకాలను పరిశీలించి నమోదు విధానాన్ని సమీక్షించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఎంపీడీవో జమలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్.




**మన ప్రజావాణి బూర్గంపాడు మండలం ( ఏప్రిల్ 21)** మండల కేంద్రమైన బూర్గంపాడు కస్తూరిబా గాంధీ పాఠశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను మరియు వండిన వంటలను పరిశీలించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు. కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ మరియు మండల ఎంపీడీవో జములా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో మెరిసిన చిలుకూరు విద్యార్థి



**చిలుకూరు ఏప్రిల్ 21(ప్రజావాణి):** జేఈఈ మెయిన్స్ సెషన్- 2 ఫలితాలను సోమవారం ఎన్ టి ఏ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణంలో రేస్ కళాశాలలో చదివిన మొక్క చరణ్ సాయి 99.56 పర్సంటైజ్ సాధించి జాతీయస్థాయిలో 1583 ర్యాంకు సాధించాడు. చిలుకూరు మండల కేంద్రానికి చెందిన మొక్క లక్ష్మీనారాయణ కుమారుడు చరణ్ సాయి ప్రాథమిక విద్య నుండి మెరుగైన ఫలితాలు సాధిస్తూ వస్తున్నాడు. జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించిన విద్యార్థిని కోదాడ ఎమ్మెల్యే ఎన్ పద్మావతి రెడ్డి, విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత రెడ్డి అభినందించారు.

# ప్రతిభ తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



**రాయికల్:ఏప్రిల్ 21 (ప్రజావాణి):** పట్టుదల, ఏకాగ్రతతో విద్యార్థులు చదివితే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని విశ్వశాంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో విశ్వం "ఎడ్ టెక్" వారి ఐఐటి-నీట్ ఫౌండేషన్ కోర్సు పూర్తైన సందర్భంగా విద్యార్థులకు గోల్డ్,సిల్వర్ మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఐఐటి-నీట్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రతి ఉపాధ్యాయుడు తెలుసుకోవడానికి వారి విద్యా ప్రమాణాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్ది ఎంతో ప్రయోజకులుగా మార్చవచ్చునన్నారు. ఇంటర్ తర్వాత తీసుకునే ఈ కోర్సు ముందుగానే పాఠశాల పరిధిలోని విద్యార్థులకు నేర్పించడం ద్వారా వారు భవిష్యత్తులో చాలా తొందరగా మంచి ఇంజనీరింగ్,మెడిసిన్ కాలేజీలలో సీటు సంపాదించడానికి మా పాఠశాలలో నిర్వహించినటువంటి ఐఐటి- నీట్ కోర్స్ చాలా ఉపయోగపడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. అనంతరం కోర్సులో విజేతలుగా నిలిచిన టాప్ ర్యాంకర్స్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్,ఉపాధ్యాయులు మహేష్,రంజిత్, అప్సర్,వెంకటేష్, షారు, సంజన,రజిత,మంజుల, స్రవంతి,సౌజన్య, అనూష, కవిత, నిహారిక,సాయి హర్ష,మమత తదితరులు పాల్గొన్నారు.

# జైత్రయాత్ర సభ విజయవంతానికి కృతజ్ఞతలు తెలిపిన

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**ప్రజావాణి పెద్దపల్లి, ఏప్రిల్ 21:** జగిత్యాలలో నిర్వహించిన "జైత్రయాత్ర" బహిరంగ సభను విజయవంతం చేసిన పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, యువతకు మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన కృతజ్ఞతా సందేశంలో, ఎండను లెక్కచేయకుండా పార్టీపై ఉన్న అభిమానంతో, నాయకత్వంపై విశ్వాసంతో వేలాదిగా సభకు తరలివచ్చిన ప్రతి కార్యకర్త, నాయకుడు, అభిమాని, యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో పాల్గొని జైత్రయాత్ర సభను విజయవంతం చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. కార్యకర్తలు కేవలం పార్టీ శ్రేణులు మాత్రమే కాకుండా తన బలగం, తన ధైర్యమని అభివర్ణించారు. జైత్రయాత్ర సభలో గులాబీ జెండా రెపరెపలు, కార్యకర్తల నినాదాలు రాబోయే విజయాలకు నాంది పలికాయని పేర్కొన్నారు. మీరు చూపిన మద్దతు, అభిమానాన్ని ఎప్పటికీ మరిచిపోనని, ఇదే ఉత్సాహం, ఐకమత్యంతో రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, ఎల్లప్పుడూ ప్రజల సేవలోనే ఉంటానని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు.

# రుద్రమూర్తికి విశేష పూజలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 21 (ప్రజావాణి):** లోకకల్యాణం కోసం ఆలయ ఈశాన్య భాగంలో గల రుద్రవనములోని (రుద్రపార్కులోని) రుద్రమూర్తికి ఈ రోజు (21.04.2026) శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ రుద్రమూర్తి విగ్రహాన్ని గతంలో వైశాఖ మాసములో నెలకొల్పడం జరిగింది.

కాగా ఈ రోజు ఉదయం జరిగిన పూజాదికాలలో ముందుగా లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రకృతి వైపరీత్యాలు నివారించబడాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని, జనులందరికీ సుఖసంతోషాలు కలగాలని పేర్కొనబడింది. తరువాత రుద్రమూర్తికి అభిషేకం నిర్వహించబడింది. అర్చకులు రుద్రమంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, గందోధకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, సుగంధోదకాల తోనూ, ఆ తరువాత జలంతోనూ ఈ అభిషేకం నిర్వర్తించబడింది. అనంతరం రుద్రదేవునికి బిల్వార్చనతో పాటు పుష్పార్చన కూడా జరిపించబడింది ఈ పుష్పార్చనలో వివిధ రకాల పుష్పాలు వినియోగించబడ్డాయి. రుద్రదేవుని చల్లని చూపులు ఎల్లప్పుడు కృష్ణానదిపై ప్రసరించడం వలన కృష్ణానదిలో నీరు సమృద్ధిగా ఉండి, పంటలు బాగా పండుతాయని, అదే విధంగా శ్రీశైలం ఆనకట్ట ఎల్లప్పుడూ పరిరక్షించబడుతూ ఉంటుందని పలువురు ఆధ్యాత్మికవేత్తలు సూచించడంతో ఆలయ ఈశాన్యభాగంలో కృష్ణానదికి అభిముఖంగా (రుద్రుని దృష్టి కృష్ణానదిపై పడే విధంగా) ఈ రుద్రుని విగ్రహాన్ని దేవస్థానం నెలకొల్పింది. ఈ కార్యక్రమములో సహాయ కార్యనిర్వహణాధికారి యం. హరిదాసు, అర్చకులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు



**మన ప్రజావాణి । పినపాక నియోజకవర్గం । ఏప్రిల్ 21:** పినపాక మండల పరిధిలోని ఏడుళ్ల బయ్యారం గ్రామంలో మంగళవారం నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు ఆరవ శ్రీలత తన కొత్త గృహంలో గృహప్రవేశం నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను అభినందిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పథకాలు సామాన్య ప్రజల జీవనోన్నతికి దోహదపడుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ, జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలియజేశారు.

## నేతకాని జాతి ఉనికిని కాపాడాలి: జిల్లా అధ్యక్షుడు గొల్లె రాజకుమార్

● గెజిట్‌లో తప్పుడు గణాంకాలపై ఆగ్రహం




**ప్రజావాణి పెద్దపల్లి, ఏప్రిల్ 21:** తెలంగాణ రాష్ట్రంలో నేతకాని సామాజిక వర్గానికి ప్రభుత్వ గెజిట్ గణాంకాల వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని నేతకాని సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లె రాజకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 లక్షల జనాభా కలిగిన నేతకాని కులస్థులను ప్రభుత్వ రికార్డుల్లో కేవలం 1.30 లక్షల మందిగా చూపడం దారుణమని విమర్శించారు. గత ప్రభుత్వాల కాలంలో ఎస్సీ జాబితాలో కాలమ్ నంబర్ 22లో తమ జనాభా వివరాలు స్పష్టంగా నమోదయ్యేవని, ప్రస్తుతం గెజిట్‌లో తమ జాతి ఉనికినే కనుమరుగు చేసేలా గణాంకాలు పొందుపరిచారని మండిపడ్డారు. నేతకాని సామాజిక వర్గంపై తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి, వాస్తవ జనాభా ప్రాతిపదికన గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేశారు. జనాభా సంఖ్యను తక్కువగా చూపడం వల్ల తమ జాతికి చెందిన యువత విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో తీవ్రంగా వెనుకబడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై వెంటనే జోక్యం చేసుకుని, గెజిట్‌లో నేతకాని జాతిని సముచితంగా చేర్చి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు, భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మంచినీళ్ల బాబునాథ్, దుర్గం జగన్, గోదావరి శ్రీనివాస్, మాదాసు సుధాకర్, దుర్గం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ 8వ వార్డులో అధ్వాన్నంగా మౌలిక సదుపాయాలు





**రాయికల్; ఏప్రిల్ 21(ప్రజావాణి) :**రాయికల్ పట్టణంలోని 8వ వార్డులో మౌలిక సదుపాయాల పరిస్థితి దయనీయంగా మారింది. వార్డులో డ్రైనేజీ పూర్తిగా ధ్వంసమై ఉండగా, రోడ్లు కూడా చెడిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్ట్రీట్ లైట్లు సరిగా పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యలపై బీసీ,ఎస్సీ,ఎస్టీ, జాక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశ్రఫ్ పలుమార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా నజీర్ ఇంటి వద్ద ఉన్న సి-9/5 విద్యుత్ స్తంభం పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. నజీర్ ఇంటికి ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభం ఇంటి పైకి వంగి పడే స్థితిలో ఉండడంతో ఆ ఇంటి సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే డ్రైనేజీ మరమ్మతులు, రోడ్ల పునర్నిర్మాణం, స్ట్రీట్ లైట్ల మరమ్మతులు చేపట్టాలని అశ్రఫ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## విధి నిర్వహణలో ఉన్న పోలీస్ పై దాడి......



**మన సమగ్ర ప్రజావాణి మోతే 21:**"సూర్యాపేట జిల్లా మోతే మండలంలో విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌పై ఇసుక ట్రాక్టర్ డ్రైవర్, అతని అనుచరులు దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు మోతే ఎస్ఐ అజయ్ కుమార్, మండల తహశీల్దార్ సంయుక్తంగా కూడలి గ్రామ శివారులోని వాగు వద్ద పికెట్ ఏర్పాటు చేశారు. ఈ పికెట్ వద్ద ప్రతిరోజూ 24 గంటలు ఒక పోలీస్ కానిస్టేబుల్, ఒక జీపీఓ అధికారి విధులు నిర్వహిస్తూ ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో కానిస్టేబుల్ కృష్ణం రాజు, జీపీఓ సుధాకర్ కలిసి విధులు నిర్వహిస్తున్నారు. కాకరవాయి నుంచి కూడలి వైపుకు వస్తున్న ఇసుక లోడ్ ట్రాక్టర్‌ను కానిస్టేబుల్ ఆపేందుకు ప్రయత్నించగా డ్రైవర్ ఆగకుండా వేగంగా వెళ్లిపోయాడు. దీంతో కానిస్టేబుల్ తన బైక్‌పై వెంటాడి ట్రాక్టర్‌ను ఆపి పత్రాలు కోరగా డ్రైవర్ సమాధానం ఇవ్వలేకపోయాడు. ఇదే సమయంలో డ్రైవర్‌తో పాటు ఉన్న మరో ఇద్దరు వ్యక్తులు కలిసి కానిస్టేబుల్‌పై దాడి చేసి కింద పడవేసి ట్రాక్టర్‌తో అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఘటన సమయంలో వెనుక నుంచి కారులో వచ్చిన వ్యక్తి తాను సోలిపురం గ్రామ సర్పంచ్ అని చెప్పుకుంటూ ట్రాక్టర్‌ను ఎందుకు ఆపుతున్నావని దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఎస్ఐ అజయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో రాయకుంటా తండాకు చెందిన భూక్యా మధు (ట్రాక్టర్ డ్రైవర్), భూక్యా శ్రీకాంత్, నునవత్ అశోక్ (సోలిపురం సర్పంచ్) పేర్లు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు."

## అంగన్వాడీలో అన్నప్రాసన,జన్మదిన వేడుకలు



**రాయికల్: ఏప్రిల్ 21 (ప్రజావాణి):**రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ గ్రామంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం కేక్ కట్ చేసి చిన్నారి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పాలకుర్తి గంగజల చిన్నారులు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ అభివృద్ధియే ధ్యేయం: ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

● రూ.12 కోట్లతో మినీ ట్యాంక్ బండ్‌కు శంకుస్థాపన

● త్వరలో మున్సిపాలిటీ, ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లకు కొత్త భవనాలు





**ప్రజావాణి పెద్దపల్లి, ఏప్రిల్ 21:** సుల్తానాబాద్ పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ. 12 కోట్ల నిధులతో చేపట్టనున్న పనులకు మంగళవారం సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చాలా కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ చెరువు అభివృద్ధి వల్ల సుల్తానాబాద్‌తో పాటు పరిసర గ్రామాల పంట పొలాలకు ఆయకట్టు స్థిరీకరణ పెరుగుతుందని తెలిపారు. చెరువు కట్ట అభివృద్ధితో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు టూరిజం శాఖ ద్వారా మరో రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో ఇప్పటికే ప్రధాన రహదారులను విస్తరించి సీసీ రోడ్లుగా అభివృద్ధి చేశామని, పూసాల రోడ్డు సెంట్రల్ లైటింగ్ తరహాలో అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ఆధునిక సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లు పూర్తి దశలో ఉన్నాయని, త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మార్కండేయ కాలనీ, శ్రీరాములపల్లి గ్రామాలకు రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. అమృత్ 2.0 పథకం కింద రక్షిత మంచినీటి సదుపాయాన్ని విస్తరించి సమస్యలను పరిష్కరిస్తామని, ఇందుకు సంబంధించిన పనులు ప్రగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే సుల్తానాబాద్ మున్సిపాలిటీ కార్యాలయానికి, ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌కు కొత్త భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. తాను శివపల్లి గ్రామంలో పుట్టినా, సుల్తానాబాద్‌లో పెరిగానని, అందువల్ల ఈ పట్టణంపై ప్రత్యేక మమకారం ఉందని చెప్పారు. ప్రజలు సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల నాటికి అన్ని హామీలు నెరవేర్చి ప్రజల ముందుకు వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్ గాదాసు మంజుల, ఇతర కౌన్సిలర్లు, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్,ఇరిగేషన్ శాఖ అధికారులు,వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## ప్రజానాయకుడు ఎడవల్లి కృష్ణ పెళ్లి రోజు శుభాకాంక్షలు

■ పలువురికి భోజనాలు పంపిణీ చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాయల శాంతయ్య

■ అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి రావాలి

■ పెళ్లి రోజు వేడుకను ఘనంగా నిర్వహించిన జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గులాం మతీన్





**కొత్తగూడెం/మన ప్రజావాణి (ఏప్రిల్ 21):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గంలోని స్థానిక రైల్వే స్టేషన్ నందు ప్రజా నాయకుడు, జనహృదయ నేత ఎడవల్లి కృష్ణ - సుశీల పెళ్లి రోజు సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ గులాం మతీన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో పలువురికి భోజన పొట్లాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో శాంతయ్య మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ నంబర్, రాజకీయవేత్త, నీతి నిజాయితీ పరుడు, సేవతత్పరుడు, స్నేహశీలి, మృదు స్వభావి ఎడవల్లి కృష్ణ - సుశీల దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపి, అమెరికా పర్యటనలో ఉన్న ఎడవల్లి కృష్ణ విజయవంతంగా పర్యటన ముగించుకుని, స్వదేశానికి తిరిగి రావాలని, ఇలాంటి పెళ్ళి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ళు, అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో, సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మలోత్ లక్ష్మణ్, యూత్ నాయకుడు ఫరీద్, లక్ష్మీదేవిపల్లి మండల బిసి నాయ

## జిల్లా ఉద్యాన అధికారి క్షేత్ర పర్యటన





**రాయికల్; ఏప్రిల్ 21 (ప్రజావాణి) :**జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి కె. లత మంగళవారం రాయికల్ మండలంలోని ఆలూరు,వీరాపూర్, ధర్మాజీపేట,ఒడ్డేలింగాపూర్ గ్రామాల్లోని పలు ఉద్యాన పంటల సాగు,మల్బరీ సాగు మరియు మష్రూమ్ పంట సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలూరు గ్రామంలోని ఎలిపెద్ది రాజు పండిస్తున్న పుచ్చ,బీర, టమాటా పంటలను పరిశీలించి తగు సూచనలు చేశారు. టమాటా పంటలో ఎండు తెగులును నివారించడానికి భూమిలో ఉపయోగకరమైన సూక్ష్మజీవుల సంఖ్యను ట్రైకోడర్మా విరిడి వంటి జీవన ఎరువుల వాడకంతో పెంచుకోవచ్చని సూచించారు. కోతుల బెడద నుండి కూరగాయలను కాపాడటానికి స్వంత ఖర్చుతో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్న రైతును అభినందించారు. అలాగే వచ్చే నెలలో కోతకు రానున్న ఆయిల్ పామ్ తోటలను పరిశీలించి, మొక్కలకు సక్రమంగా డ్రిప్ ద్వారా నీటిని అందించి నట్లయితే గెలల బరువు పెరుగుతుందని తెలిపారు. వీరాపూర్ గ్రామంలో ప్లాస్టిక్ మల్చింగ్ పద్ధతితో సాగు చేస్తున్న లిల్లీపూల సాగును పరిశీలించి సస్యరక్షణ చర్యలు వివరించారు. ధర్మాజీపేట, ఒడ్డెలింగాపూర్ గ్రామాల్లోని పట్టు పరిశ్రమ షెడ్డు నిర్మాణాలను పరిశీలించారు. మల్బరీ సాగు వల్ల కేవలం నెల రోజుల్లో ఆదాయం పొందవచ్చని ఉద్యాన శాఖ ద్వారా షెడ్డు నిర్మాణానికి రైతుకు రూ. 2,25,000/- సబ్సిడీ అందజేయబడునని తెలిపారు. రాయికల్ పట్టణంలో పుట్టగొడుగుల పెంపక కేంద్రాన్ని పరిశీలించారు. 45 రోజుల్లో ఆదాయాన్ని పొందే పట్టు పురుగుల పెంపకం రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. అలాగే ఈ సంవత్సరం ఉద్యాన శాఖ ద్వారా ప్లాస్టిక్ మల్చింగ్, కూరగాయల పందిరి, డ్రిప్ సదుపాయం వంటి వివిధ పథకాలకు రాయితీ అందజేయబడునని, ఆసక్తి గల రైతులు సంబంధిత ఉద్యాన అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి కె. లత,జగిత్యాల నియోజకవర్గ ఉద్యాన అధికారి కె. స్వాతి,ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బంది రాజేష్, కుమార్ డ్రిప్ కంపెనీ సిబ్బంది సురేష్,తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో జాగ్రత్తే రక్షణ -- దొంగతనాల నివారణకు ప్రజల అప్రమత్తత కీలకం



**కొండాపూర్, ఏప్రిల్ 21(ప్రజా వాణి):**వేసవి కాలంలో పాఠశాలల సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో దొంగతనాల అవకాశాలు పెరిగే ప్రమాదం ఉందని కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ కాలంలో ప్రజలు పెళ్లిళ్లు, పర్యటనలు, కుటుంబ సభ్యులతో బయటకు వెళ్లడం ఎక్కువగా జరుగుతుందని తెలిపారు. ఈ పరిస్థితిని దొంగలు తమకు అనుకూలంగా మార్చుకునే అవకాశముందని పేర్కొన్నారు. కాబట్టి ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోలీసులకు సహకరించాలని ఒక ప్రకటనలో సూచించారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు దొంగతనాల నివారణ కోసం ప్రజలు పాటించాల్సిన ముఖ్య సూచనలు ఎస్ ఐ చేశారు. ఇంటి బయట లేదా డాబాలపై నిద్రించే వారు మెడలో ధరించే బంగారు ఆభరణాలపై ప్రత్యేక జాగ్రత్త వహించాలి. ఇంట్లో అధిక మొత్తంలో బంగారం,నగదు ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం మంచిదని సూచించారు. బస్సుల్లో ప్రయాణించే సమయంలో తమ సామాను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులు ఇచ్చే ఆహారం, పానీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించవద్దని హెచ్చరించారు. ఊరికి వెళ్తున్నప్పుడు విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా భద్రంగా దాచుకోవాలి. బీరువా తాళాలు బయట కనిపించే ప్రదేశాల్లో ఉంచకూడదు. ఇంటి తలుపులకు నాణ్యమైన తాళాలు ఉపయోగించడం, తాళం బయటకు కనిపించకుండా చూసుకోవడం అవసరం. ఇంటి ముందు చెప్పులు ఉంచడం, లైట్లు ఆన్‌లో ఉంచడం ద్వారా ఇంట్లో ఎవరైనా ఉన్నట్టు భావన కలిగించవచ్చని తెలిపారు. పేపర్ బాయ్, పాలు వేసే వారికి ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు. విశ్వసనీయమైన వాచ్‌మెన్‌లను మాత్రమే నియమించుకోవాలని పేర్కొన్నారు. ఊరికి వెళ్లే ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌కు, అలాగే నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇవ్వడం మంచిదని తెలిపారు. తరచుగా ఇంటి పరిస్థితిని పొరుగువారితో తెలుసుకోవడం కూడా భద్రతకు దోహదం చేస్తుంది. సోషల్ మీడియాలో బయటకు వెళు న్న విషయాలను పంచుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా భద్రతను పెంచుకోవచ్చని, వాటి డి వి ఆర్ లను రహస్య ప్రదేశాల్లో ఉంచి మొబైల్ యాప్ ద్వారా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. బయట తిరుగుతున్నప్పుడు లేదా ముగ్గులు వేస్తున్నప్పుడు మెడలోని ఆభరణాలను జాగ్రత్తగా కవర్ చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తేనే దొంగతనాలను సమర్థంగా అరికట్టడం సాధ్యమవుతుందని ఎస్ఐ సోమేశ్వరి స్పష్టం చేశారు.

# వెలిదండ ZPHS లో HPV వ్యాక్సినేషన్

**● ప్రారంభించిన సర్పంచ్ చెన్నగాని సాంబయ్య**

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 21 :** గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS)లో మంగళవారం విద్యార్థినులకు HPV(హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య ఘనంగా ప్రారంభించారు. బాలికల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని, వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థినులకు టీకా వేయించే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెన్నగాని సాంబయ్య మాట్లాడుతూ.. భవిష్యత్తులో మహిళలకు వచ్చే సర్వికల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) మహమ్మారిని నివారించడంలో ఈ టీకా రక్షణ కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అధికారులు వెల్లడించిన కీలక వివరాలు: జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఈ వ్యాక్సినేషన్ అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన అర్హతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: అర్హత: 14 సంవత్సరాలు నిండి, 15వ ఏట ప్రవేశించే బాలికలందరికీ ఈ టీకా వేయబడుతుంది (21-01-2011 నుండి 31-03-2012 మధ్య జన్మించిన వారు).

ప్రత్యేక వెసులుబాటు: మార్చి 8, 2026 నుండి ప్రారంభమైన ఈ 90 రోజుల ప్రత్యేక క్యాంపెయిన్ కాలంలో, 15 ఏళ్లు నిండిన బాలికలు కూడా టీకా తీసుకోవడానికి అర్హులు.

నిరంతర ప్రక్రియ: మూడు నెలల క్యాంపెయిన్ ముగిసిన తర్వాత కూడా, సాధారణ టీకా పంపిణీలో భాగంగా ప్రతి ఆరోగ్య కేంద్రంలో 14 ఏళ్ల బాలికలకు ఈ వ్యాక్సిన్ నిరంతరం అందుబాటులో ఉంటుంది.

బాలికల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పిల్లలకు టీకాలు వేయించాలని ఈ సందర్భంగా అధికారులు మరియు సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు







**రాయికల్;ఏప్రిల్ 21(ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ "తరంగిణి–2026"వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ..... పాఠశాలల్లో వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులలోని ప్రతిభ పాటవాలు వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్న శిఖరాలను అధిరోహించాలని, సోషల్ మీడియాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యమని అన్నారు. వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు పలు సందేశాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రమ్స్, గిటార్, పియానో, డ్యాన్సులు, పౌరాణిక దేశభక్తి నృత్యాలతో పలువురిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు, డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ల

# ప్రకృతి పద్ధతులతో రైతుకు లాభాల బాట

**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 21:** ప్రకృతి వ్యవసాయ పద్ధతులను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తే రైతులు స్థిరమైన, లాభదాయకమైన వ్యవసాయాన్ని సాధించవచ్చని వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ తెలిపారు. బుధవారం కాగతి రైతు సేవా కేంద్రంలో మండలంలోని రైతు సేవా కేంద్ర సిబ్బంది, వ్యవసాయ సిబ్బందికి సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన పలు ముఖ్యమైన విధానాలపై సవివరంగా అవగాహన కల్పించారు. ముందస్తు వర్షాకాలపు విత్తనాల విత్తకం విధానం, ఏడాది పొడవునా పచ్చదనం కొనసాగించే విధానం, ఎండకాల పరిస్థితులను ఎదుర్కొనే తేమ సంరక్షణ విధానం, అర్ధచంద్రాకారపు గోతుల పద్ధతి వంటి అంశాలను వివరించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, ముందస్తు విత్తనాల విత్తకం ద్వారా పంటలు త్వరగా స్థిరపడతాయని, దీని వల్ల దిగుబడులు





మెరుగుపడతాయని తెలిపారు. ఏడాది పొడవునా పచ్చదనం కొనసాగించడం వల్ల భూసారం పెరిగి నేల ఆరోగ్యం మెరుగవుతుందని చెప్పారు. అలాగే ఎండకాల పరిస్థితుల్లో నేలలో తేమను ఎక్కువకాలం నిల్వ ఉంచే విధానం ద్వారా పంటలను రక్షించవచ్చని వివరించారు. తక్కువ నీటితో కూడా సాగు సాధ్యమవుతుందని, రైతులకు ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని తెలిపారు. ఇక అర్ధచంద్రాకారపు గోతుల పద్ధతి ద్వారా వర్షపు నీటిని సేకరించి నేలలోకి చొరబాటును పెంచి మొక్కల వేర్లకు తగిన తేమ అందించవచ్చని చెప్పారు. తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో ఈ విధానం పంటల పెరుగుదలకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు నాయక్ నూతన గృహప్రవేశం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్

- కష్ట పడ్డ ప్రతి కార్యకర్తను ఆదుకుంటాం
- కాంగ్రెస్ పార్టీ అంటే నే పేదల కోసం పనిచేస్తుంది
- ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 21** అడవిదేవులపల్లి మండలం బంగారు కుంట గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరంటోతూ బంగారు నాయక్ నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశనికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లలిత దంపతులు ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలం లోని కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతి కార్యకర్తని అని విధాలా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ అంటే నే పేదల కోసం పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమం లో అడవిదేవులపల్లి మండలం లోని సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు మాజీ జడ్పీటీసీ లు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కష్టపడి పనిచేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యం

**● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థు లను అభినందిస్తూ, వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, కష్టపడి పని చేస్తే ఎంతటి విజయమైనా సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తన చిన్నతనంలో తనకు ప్రత్యేకమైన కలలు లేదా ఆత్మవిశ్వాసం లేవని, అయితే ఇంటర్ ఫలితాలు తనలో నమ్మకాన్ని పెంచాయని తెలిపారు. కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమనే విశ్వాసం అప్పుడు కలిగిందని చెప్పారు. ప్రస్తుతం మంచి మార్కులు సాధించిన ప్రతి విద్యార్థిలో ప్రతిభ, మేధస్సు ఉన్నాయని, వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇప్పటితోనే ఆగకుండా ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, మంచి కళాశాలలో సీటు పొందేందుకు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని తెలిపారు. మంచి విద్యా సంస్థల్లో చదవడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు, జీవన శైలీలు తెలుసుకునే అవకాశం ఉంటుందని, ఎప్పుడూ తక్కువగా భావించకూడదని సూచించారు. కష్టపడి పనిచేస్తూ, మనపై మనం నమ్మకం ఉంచితే ఏ లక్ష్యమైనా సాధ్యమని పేర్కొన్నారు. విజయం సాధించిన వారిలో మేధస్సు, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, కష్టపడే స్వభావమనే మూడు ముఖ్య లక్షణాలు కనిపిస్తాయని





తెలిపారు. ఒకసారి విజయం సాధించిన తరువాత అక్కడే ఆగిపోకుండా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రయత్నించాలన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ మంచి పరిజ్ఞానాన్ని సాధించే దిశగా కృషి చేస్తే విజయం సహజంగా వస్తుందని, వైఫల్యాలు మనల్ని ఆపకూడదని చెప్పారు. జీవితం అనేది సవాళ్లతో నిండినదని, వాటిని ఎలా అధిగమిస్తామన్నదే ముఖ్యమని పేర్కొన్నారు. కష్టాల ద్వారా వచ్చిన ఫలితాలు మరింత విలువైనవని తెలిపారు. జీవితంలో అవకాశాలు ఎప్పుడూ ఉంటాయని, ఒక అవకాశం కోల్పోయినా మరో అవకాశం వస్తుందని, విద్యార్థులు తమ లక్ష్యాల సాధనలో పట్టుదలగా ఉండాలని సూచించారు. అడ్డంకులు, వైఫల్యాలను పాఠాలుగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల విద్యను నేర్చుకోవడం సులభమైందని, సోషల్ మీడియా, రీల్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్‌ను సానుకూలంగా వినియోగిస్తూ కొత్త విషయాలను నేర్చుకోవాలని, ప్రపంచంలో జరుగుతున్న మార్పులను నిరంతరం తెలుసుకుంటూ ఉండాలని చెప్పారు. విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, ప్రతి నెల ఒక కొత్త పుస్తకం చదివే లక్ష్యాన్ని పెట్టుకోవాలని సూచించారు. చదివిన విషయాలను రాసుకునే అలవాటు పెంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూకాలేజీల్లో నిర్వహించిన ప్రత్యేక తరగతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంలో ఎంతో సహాయ పడ్డాయని తెలిపారు. ఆ తరగతుల వల్లే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించ గలిగామని పేర్కొన్నారు. అలాగే, ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగం, లెక్చరర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రభుత్వ విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కే.రవిబాబు, కెజిబివి, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ఆర్జేసీ, స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్, అంబేద్కర్ కళాశాల, మోడల్ కాలేజీ ఎస్ఓలు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామంలో ట్రాక్టర్ల అతివేగం -- చిన్నారుల ప్రాణాలకు ముప్పు



**మన ప్రజావాణి మణుగూరు / ఏప్రిల్ 21:** మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ల నిర్లక్ష్యంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. గ్రామంలోని చిన్నచిన్న వీధుల్లో కొంతమంది డ్రైవర్లు మితిమీరిన వేగంతో ట్రాక్టర్లు నడుపుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ డ్రైవర్లు మార్పు చూపడం లేదని వారు తెలిపారు. ప్రత్యేకంగా చెరువు సమీపంలోని సింగారం ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాల వద్ద పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. చిన్నపిల్లలు రోడ్లపై ఆడుకుంటున్న సమయంలో కూడా ట్రాక్టర్లు వేగంగా దూసుకెళ్తుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశముందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల డ్రైవర్లు అదుపు తప్పి వేగంగా ప్రయాణిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ యజమానులు తమ డ్రైవర్లకు వేగ పరిమితులు పాటించాలని సూచించాలని, అలాగే గ్రామ పెద్దలు మరియు సంబంధిత అధికారులు డ్రైవర్లను పిలిపించి కఠినంగా హెచ్చరించాలని స్థానికులు కోరుతున్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి పిల్లల భద్రతను నిర్ధారించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**● గిరిజన యువతి యువకులు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం**
**● ఐటీడీఏ భద్రాచలం పీవో బి.రాహుల్**

**భద్రాచలం మన ప్రజావాణి (ఏప్రిల్ 21):** 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 24వ తేదీ నాడు ఉచిత శిక్షణ కార్యక్రమాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువతి యువకులు ఇట్టి ఉచిత శిక్షణా కార్యక్రమాలకు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోగలరని ఆయన అన్నారు.

ఉచిత శిక్షణ కార్యక్రమాల వివరాలు

1) బ్యూటీ తెరపిస్ట్, 2) బ్రైడల్ ఫ్యాషన్ అండ్ ఫోటో మేకప్ ఆర్టిస్ట్,



3) యోగ ట్రైనర్,4) వెల్నెస్ ట్రైనర్, 5) సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్, 6) ఎంబ్రాయిడరీ మిషన్ ఆపరేటర్, 7) స్పెషలయిజెడ్ సూయింగ్ మిషన్ ఆపరేటర్,8) డొమెస్టిక్ ఐటీ హెల్ప్ డెస్క్ అటెండెంట్,9) జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, 10) వేర్ హౌస్ అసోసియేట్,11) సి ఆర్ ఎం డొమెస్టిక్ నాన్ వాయిస్, 12) డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, 13) టెలికాం కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ రిపేర్ సెంటర్, 14) ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్, 15) ఇన్ స్టోర్ ప్రమోటర్, 16) హ్యాండ్ హెల్డ్ డివైజ్ టెక్నీషియన్,17) హ్యాండ్ ఎంబ్రాయిడరీ, 18) వేరే హౌస్ సూపర్వైజర్. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫామ్, స్టడీ మెటీరియల్ మరియు శిక్షణ కథానంతరం సర్టిఫికెట్స్ కల్పించబడునని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులకు కావలసిన విద్యార్హతలు 8వ తరగతి/పదవ తరగతి/ఇంటర్/డిగ్రీ చదివి ఉండాలని, వయస్సు 18 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని, అర్హత గలవారు ఆధార్ కార్డ్, కులం, పాస్ ఫోటో, స్టడీ పత్రాలతో గిరిజన భవనం పక్కన గల వైటిసి భవనం నందు ఈనెల 24వ తేదీన హాజరు కాగలరని ఆయన కోరారు. మరింత సమాచారం కొరకు 9347466615, 6302608905, 9391292594 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన అన్నారు.

# ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్ వేడుకలు

- భూమి మీద దేవతలు తల్లిదండ్రులే







**కోదాడ ఏప్రిల్ 21,ప్రజావాణి :** ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో జోనల్ ఇంచార్జ్ స్నేహలత ఆధ్వర్యంలో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్ వేడుకలు నిర్వహించారు. స్నేహలత మాట్లాడుతూ విద్యార్థుల ప్రతి విజయానికి కారణం తల్లిదండ్రులే అని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తల్లిదండ్రులతో సమానమని అన్నారు. ప్రతి విద్యార్థికి మొదటి పాఠశాల తమ ఇల్లే అని, మొదటి టీచర్ తల్లిదండ్రులని అన్నారు. భూమి మీద దేవతలు తల్లిదండ్రులే అని అన్నారు. విద్యార్థుల ప్రతి విజయంలో తల్లితండ్రుల పాత్ర అమోఘమని అన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు విద్యార్థుల కోసం తమ జీవితాలను అర్పిస్తారని అన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల యొక్క అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. మన పాఠశాల సంస్కృతి, సంప్రదాయాలకి నిలయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సయ్యద్ పల్లి దర్గా ఉర్సులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,ఏప్రిల్ 20:** పరిగి మండలం సయ్యద్ పల్లి గ్రామంలో నిర్వహించిన హజ్రత్ సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ సాని ఉర్సు వేడుకలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గంధోత్సవంలో పాల్గొని అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ సాని దర్గా ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, మాజీ ఎంపీపీ అరవింద్ రావు పంతులు, సయ్యద్పల్లి వెంకటయ్య కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, వారాల రవీందర్, రవికుమార్, శివనోళ్ల భాస్కర్, మిదిగడ్డ శ్రీనివాస్, ఆనం ఆంజనేయులు, శశాంక్ రెడ్డి నరేష్ యాదవ్, సంజీవ్, రాములుతదితరులు పాల్గొన్నారు.







# కర్ణాటకలో తెలుగు పాటలతో దుమ్ము లేపిన నవ యువకుడు

● యువకుడి ప్రతిభకు ప్రశంసలు



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 21** పెద్ద కొడప్గల్ మండల కేంద్రం నీకి చెందిన మేత్రి భాను ప్రసాద్ తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంటున్నాడు. చదువును కొనసాగిస్తూ సంగీతంపై ఉన్న ఆసక్తితో బ్యాండ్‌లో పాల్గొంటూ తెలుగు పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్నాడు. ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా, ఔరాద్ తాలూకా, మనూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో భాను ప్రసాద్ తన ప్రదర్శనతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. తెలుగు పాటలతో దుమ్ము లేపుతూ ప్రేక్షకులను అలరించి మంచి ప్రశంసలు అందుకున్నాడు. చదువు మరియు అభిరుచిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న భాను ప్రసాద్ వంటి యువకులు మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తారని గ్రామస్థులు అభినందిస్తున్నారు. భవిష్యత్తులో అతను సంగీత రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వం పక్వాడ కార్యక్రమంమర్రిగూడెం.గ్రామంలో







**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్ 21:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో.కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం 'జల్ పక్వాడ'లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడెంలో మంగళవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా, విద్యా కమిటీ సభ్యులు మరియు తల్లిదండ్రులతో సమావేశం జరిగింది.సమావేశంలో రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి పొదుపు చర్యలపై విస్తృతంగా చర్చించారు. మంచినీటి, సాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాల కొరతను నివారించేందుకు ఇంకుడు గుంతల ఏర్పాటు, చెరువుల పునరుద్ధరణ అవసరాన్ని అధికారులు వివరించారు. నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల చేరికపై సమీక్ష నిర్వహించారు. 'బడి పిలుస్తుంది' కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు సమీప ప్రాథమిక పాఠశాలలను , మంచి స్పందన వచ్చింది.

# : సాక్షి పత్రికలో ప్రచురితమైన అవాస్తవ కథనంపై కూనవరం టీడీపీ నాయకుల తీవ్ర ఖండన



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్ 20** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం: సాక్షి పేపర్ లో కూనవరం మండల ప్రాజెక్టు నిర్వాసితులపై ప్రచురితమైన కథనం పూర్తిగా అసత్యం, వాస్తవాలకు విరుద్ధమని కూనవరం టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇది రాజకీయ ప్రేరిత దుష్ప్రచారం మాత్రమేనని వారు పేర్కొన్నారు.మా స్పష్టీకరణ:వాస్తవాల వక్రీకరణ:గత ప్రభుత్వ హయాంలో నిర్వాసితులు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రజలు ఇంకా మర్చిపోలేదు. 2022 వరదల సమయంలో బాధితులను నిర్లక్ష్యం చేసిన వారు, నేడు ప్రస్తుత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం విచిత్రమని విమర్శించారు. గత ఐదేళ్లలో నిర్వాసితులకు సరైన పరిహారం అందించని వారు ఇప్పుడు విమర్శలు చేయడం గురువింద గింజ తన నలుపును ఎరుగదు" అన్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు.

2. చిత్తశుద్ధితో చర్యలు:గత ప్రభుత్వం హామీలకే పరిమితమైందని, కానీ ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం నిర్వాసితుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.పరిహారం, పునరావాస కార్యక్రమాలు పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

3. రాజకీయాలకు తావులేదు:ప్రజల కష్టాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం తగదని హెచ్చరించారు. వైఎస్సార్సీపీ నేతలు తప్పుడు ప్రచారాలను మానుకొని బాధితుల పక్షాన నిలవాలని సూచించారు.ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయడం, వారికి రావాల్సిన ప్రతి ప్రయోజనం నేరుగా అందించడం మా ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ప్రజలు ఇటువంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.కూనవరం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గుడి అప్పారావు తెలుగుదేశం పార్టీ నాయకులు

# జాతీయ స్థాయి బీచ్ వాలీబాల్‌లో తెలంగాణకు ఘన విజయం






**పాల్వంచ/మన ప్రజావాణి (ఏప్రిల్ 21):** మంగళవారం రోజు సాయంత్రం గోవా రాష్ట్రంలోని మీరామర్ తీరంలో, పనాజీ వద్ద నిర్వహించిన జాతీయ స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలలో తెలంగాణ బాలుర జట్టు ఢిల్లీ జట్టుపై 2--0 స్కోరుతో అద్భుత విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన పోటీలో తెలంగాణ జట్టు ఆధిపత్యం ప్రదర్శించి స్పష్టమైన గెలుపును నమోదు చేసింది. ఈ విజయానికి పాల్వంచ మండలంలోని గిరిజన సంక్షేమశాఖ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని క్రీడాకారులు వర్ధన్, వై.రిషివర్మ, జి.విష్ణు, బి.కార్తిక్ ముఖ్య పాత్ర పోషించారు. జట్టు శిక్షకుడిగా కొమరం వెంకటనారాయణ, సహాయ శిక్షకుడిగా కె.రామానందం, విభాగాధిపతిగా వై. రామారావు సేవలు అందించారు. తెలంగాణ బీచ్ వాలీబాల్ బాలుర జట్టు విజయంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, క్రీడా అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ప్రజల సమస్యలు పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నాము..

■ 22 వినతులు వచ్చాయి..
■ పరిష్కారము కోసము ఆయా శాఖలకు పంపించాము
■ పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వెల్లడి..







**పలాస ప్రజావాణి ప్రతినిధి :** పలాస నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళ వారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన "ప్రజా పరిష్కార వేదిక -- ప్రజా దర్బార్" కార్యక్రమం అధికారికంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు హాజరై తమ సమస్యలను శాసనసభ్యురాలికి వినిపించారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలు, తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర సమస్యలకు సంబంధించిన 22 మంది వినతిపత్రాలను సమర్పించారు. శాసనసభ్యురాలు ప్రజల వినతులను శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండటం తమ ప్రధాన బాధ్యత అని, ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయడం ద్వారా వేగవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అకస్మిక తనిఖీలు

● ఉద్యోగ హామీ పనులు, అంగన్వాడీలు, పాఠశాలలపై పరిశీలన





**ప్రజావాణి శాయంపేట:** మండలంలోని మైలారం గ్రామంలో జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా వంద రోజుల ఉద్యోగ హామీ పనులను పరిశీలిస్తూ, పనులు చేస్తున్న కార్మికులతో నేరుగా మాట్లాడారు. హాజరు పట్టికలను తనిఖీ చేసి, పనులకు రాని వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులు లోన్లు తీసుకుంటున్నారా లేదా అనే విషయంపై కూడా విచారణ చేశారు. అలాగే సంఘాల సమావేశాలు నెలనెలా జరుగుతున్నాయా అని ప్రశ్నించారు మహిళలతో ముచ్చటించిన కలెక్టర్, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారంపై దృష్టి సారించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలను, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి రిజిస్టర్లు, బాలింతలకు సరఫరా చేసే ఆహార విధానం, హాజరు పట్టికలను పరిశీలించారు. అంగన్వాడీలలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

తదుపరి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులతో మాట్లాడి బోధన విధానాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, తరగతి గదులు, టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంజెపీ ప్రభుత్వ పాఠశాలలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో తాజా కూరగాయలు వినియోగించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. వంటగది, సిబ్బంది వివరాలు, బోధన ప్రక్రియను కూడా సమీక్షించారు. ఇక మైలారం గ్రామానికి చెందిన రైతులు కలెక్టర్‌ను కలిసి చెరువుల పూడిక మట్టిని పంట పొలాలకు తరలించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఒక ఎకరానికి పది ట్రాక్టర్ల మట్టిని తరలించేందుకు అధికారులు అడ్డుకుంటున్నారని, ట్రాక్టర్లు, జేసీబీలను పట్టుకొని ఇబ్బందులు కలిగిస్తున్నారని రైతులు ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు చెల్లించేందుకు సిద్ధమని తెలిపారు. తమకు సహకరించాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపీడీవో, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికలతో వచ్చే విద్యా సంవత్సరాన్ని ప్రారంభించాలి..

● స్కూల్ ప్రారంభించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి...
● జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 21):** 2026--27 ఈ విద్యా సంవత్సరం జరిగిన ప్రగతిని సమీక్షించుకొని స్పష్టమైన ప్రణాళికతో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి అన్నారు. జిల్లా విద్యాశాఖ మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు తో మంగళవారం రోజు కలెక్టరేట్ మీటింగ్ హాల్లో జరిగిన సంవత్సరాంత సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రాథమిక స్థాయిలో ఎఫ్ఎల్ఎన్ ఉన్నత స్థాయిలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమంలో జరిగిన ప్రగతిని, లోటుపాట్లను సమీక్షించుకొని, వచ్చే విద్యా సంవత్సరం ఉన్నతమైన ఫలితాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. విద్యాశాఖలో జరిగే వివిధ కార్యక్రమాలైన పాఠశాల వారి విద్యార్థుల నమోదు, మూతబడిన పాఠశాలను తిరిగి తెరిపించడం, అదేవిధంగా గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి నమోదులో మార్పు, పిల్లల ఆధార్, అపార్ పరిస్థితి, ప్రతి పాఠశాల యొక్క మౌలిక వసతుల లభ్యత మొదలగు, అంశాలపై ప్రస్తుత స్థితిని తెలియజేస్తూ, వచ్చే విద్యా సంవత్సరానికి ఎటువంటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పని చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. అదేవిధంగా పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న మరమ్మతులు, నిర్మాణ పనులపై కూడా ఆయా ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులతో కలిపి సమీక్ష చేశారు. ఈ సంవత్సరం ప్రాథమిక స్థాయిలో, ఎఫ్ఎల్ఎన్, ఉన్నత స్థాయిలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలలను సందర్శించిన వివరాలు మొదలగు, వాటిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి చూపించి, ఈ సంవత్సరం ఫలితాలను బేరీజు వేసుకొని వచ్చే సంవత్సరం 100శాతం ఫలితాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పిల్లలు వేసవి సెలవులలో అభ్యసన ప్రక్రియకు దూరం కాకుండా ఉండటానికి వారికి 45 రోజులు పాటు ఎటువంటి రాత పనిని ఇవ్వాలో దిశా నిర్దేశం చేస్తూ, పిల్లలందరూ ఈ రాత పనిలో నిమగ్నం అయ్యే విధముగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దానికై ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని, విద్యార్థుల్లో అభ్యసన లోపం లేకుండా చూడాలని కోరారు. వివిధ మండలాల్లో భవిత భవనాల నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, పాఠశాలలు పునః ప్రారంభం నాటికి పిల్లలకి అందించాలని, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ ఎస్ కె. సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, బాలిక విద్యా కోఆర్డినేటర్ జే. అన్నామని, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజలకు కఠిన హెచ్చరిక

● మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు
● పెద్దమందడి ఎస్ఐ జలంధర్ రెడ్డి





**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** ప్రమాదాలను నివారించడమే ప్రధాన లక్ష్యం పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రోజు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై జలందర్ రెడ్డి, తెలిపారు మంగళవారం రోజు పెద్దమందడి పోలీస్టేషన్ పరిధిలోని అల్వాల గ్రామ చౌరస్తాలో పెద్దమందడి ఎస్సై జలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారులపై ప్రయాణించే వాహనదారులను ఆపి, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తులు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారని ఎస్సై తీవ్రంగా హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని గుర్తు చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి, సురక్షిత రవాణా వ్యవస్థకు తోడ్పడాలని కోరారు.

# భద్రగిరి మార్ట్ సృష్టి పై ప్రశంసల జల్లు ...!

● ఐటీడీఏ పిఓకు సీనియర్ ఐఏఎస్ అధికారిని శాంత కుమారి అభినందనలు








**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 21):** భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ ఎంతో ప్రయోజనకరమని దీని ఏర్పాటులో విశేషంగా కృషి చేసిన భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ అభినందనీయులని మెచ్చుకుంటూ వైస్ చైర్పర్సన్, డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.సి.ఆర్ హెచ్.ఆర్.డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ ఐటీడీఏ పీవో రాహుల్ కు ప్రశంసా పత్రం పంపించారు.

భద్రాద్రి మార్ట్ చేస్తున్న ప్రశంసనీయమైన కృషిని నేను ఈ పత్రం ద్వారా అభినందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక గిరిజన ఉత్పత్తులకు విలువను జోడించి, బ్రాండింగ్ కల్పించి, భద్రగిరి మార్ట్ ద్వారా మార్కెట్ సౌకర్యాలను కల్పించడంలో మీ చొరవ నిజంగా అభినందనీయం అన్నారు. ఈ ప్రయత్నం గిరిజన వర్గాల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, వారి ఉత్పత్తులను విస్తృత మార్కెట్లతో అనుసంధానించడం ద్వారా వారిని సాధికారులను చేస్తుందని, సమగ్ర అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందని నేను నమ్ముతున్నట్లు ఆ ప్రశంస పత్రంలో పేర్కొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో రేస్ ప్రభంజనం.

● జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన రేస్ విద్యార్థులు.



**కోదాడ, ఏప్రిల్ 21/ ప్రజావాణి :**జేఈఈ మెయిన్స్ సెషన్- 2 ఫలితాలను సోమవారం ఎన్ టి ఏ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన మొక్క చరణ్ సాయి 99.56 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో 1583, చిలుకూరు భాను శంకర్ 98.76 పర్సంటైల్ 5225,ఐ. కృష్ణ చరణ్ 97.25 పర్సంటైల్ సాధించి 6274 ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరి విభాగాలలో గుండ్లపల్లి రమ్యశ్రీ (ఈడబ్ల్యూఎస్) 431, చింతకాయల కార్తీక్1489 (ఓ బి సి), బానోతు గణేష్6148 , ఎం .సంజీవ్ 9132లు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థులు .అడ్వాన్స్ కు అర్హత సాధించారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ఎన్ఐటీల, ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షల్లో తమ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. కాలేజీలో సరైన శిక్షణ, విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి అధ్యాపకుల మార్గదర్శకత్వం వలన ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారంలో భాగంగా రెండవ రోజు టాలెంట్ టెస్ట్ విజయవంతం

● జిల్లా వ్యాప్తంగా 166 హాస్టళ్లు, కేజీబీవీలు, గురుకులాలు ఆదర్శ పాఠశాలల్లో నిర్వహణ





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలోని 166 హాస్టళ్లు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు గురుకులాలు, ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి విభిన్న పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, ప్రసంగం, క్విజ్, డ్రామా, డ్యాన్స్, సింగింగ్, క్యారమ్ వంటి కార్యక్రమాలతో పాటు కొన్ని విద్యా సంస్థల్లో రన్నింగ్ వంటి క్రీడా పోటీలు కూడా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల నిర్వహణను జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, సంక్షేమ శాఖ సిబ్బంది పర్యవేక్షించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడుతున్నాయని అధికారులు తెలిపారు. వెల్ఫేర్ వీక్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు వయోవృద్ధుల సంరక్షణ పై అవగాహన




**చిత్తూరు ఏప్రిల్ 21 ప్రజావాణి:** చిత్తూరు జిల్లా కేంద్రంలోని విజయం ఇంజనీరింగ్ కళాశాల చిత్తూరు నందు తల్లిదండ్రులు వయోవృద్ధుల, సంరక్షణ మరియు డ్రగ్స్ నివారణ అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో మన సంస్కృతి కళా సంస్థ వారిచే విజయం ఇంజనీరింగ్ కళాశాల చిత్తూరు, పూతలపట్టులో వృద్ధుల సంరక్షణ, మరియు డ్రగ్స్ నివారణ అనే అంశంపై విద్యార్థులకు , తల్లిదండ్రులు,వృద్ధులు మాదకద్రవ్యాల పైన పాటలు పాడి అవగాహన కలుగజేయడం జరిగింది. ఈ సందర్భంగా మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి కలకట రెడ్డప్ప కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నేటి యువత జీవితం పట్ల బాధ్యత కలిగి చెడు అలవాట్లు, డ్రగ్స్ వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలకు చేరుకొని, తల్లిదండ్రులను గౌరవిస్తూ మానవ సంబంధాలకు ప్రాధాన్యత కల్పిస్తూ, నైతిక విలువలను కాపాడుకుంటూ, కుటుంబానికి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంబోలు హరినాథ్, అనంత కుమార్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సంరక్షణే లక్ష్యం -- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

● అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే సందర్భంగా గోడ పత్రిక ఆవిష్కరణ



**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 21 సంగారెడ్డి:**అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే పక్షాన్ని పురస్కరించుకుని, “99 రోజుల ప్రజా పాలన” కార్యక్రమంలో భాగంగా నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను మంగళవారం కలెక్ట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ పాండుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. “భూమిని కాపాడుకుందాం”, “ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం”, “పచ్చదనం పెంచుదాం” వంటి నినాదాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. అలాగే, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెట్ల పెంపకం చేపట్టడం, నీటి వనరులను సంరక్షించడం వంటి చర్యలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, యువత పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అందరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే భూమి సంరక్షణ సాధ్యమవుతుందని, పర్యావరణ హిత చర్యలను నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, NGC జిల్లా సమన్వయ కర్త మాధవ రెడ్డి, SGF సెక్రటరీ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు తప్పనిసరి -- ఏఈఓ ఆర్ విజయ వంశీ సూచనలు




**మన ప్రజావాణి । ఆళ్లపల్లి మండలం । ఏప్రిల్ 21:**ఆళ్లపల్లి మండలంలోని రైతులకు వ్యవసాయ శాఖ ఏఈఓ ఆర్ విజయ వంశీ మంగళవారం కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రాయ్ శల్ లో నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయని రైతులకు రైతు భరోసా, పి ఎం కిసాన్ యూరియా స్లాట్ బుకింగ్, ధాన్యం, మక్క, పత్తి కొనుగోలు వంటి పథకాల ప్రయోజనాలు నిలిచే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి రైతు వెంటనే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. రైతులు తమ ఆధార్ కార్డు, మొబైల్ నంబర్తో సమీప వ్యవసాయ కార్యాలయం లేదా కామన్ సర్వీస్ సెంటర్ కేంద్రాలకు వెళ్లి సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, పంట కొనుగోలు సౌకర్యాలు సకాలంలో పొందేందుకు ఈ నమోదు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులను చైతన్యపరుస్తున్నామని, ఎలాంటి సందేహాలు ఉన్నా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని ఏఈఓ సూచించారు. రైతులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నమోదు పూర్తి చేసి ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉద్దానము లో కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్న వృద్ధులు

- పోయిన సర్కారు పట్టించు కోలేదు..
- కూటమి సర్కారు వచ్చి. రెండేళ్లు పూర్తి అవుతున్న వృద్ధుల ఫెన్స్ న్ కోసము పట్టించు కోవడం లేదు
- ఏడు పదులు దాటుతున్న వృద్ధులకు అందని ఫెన్సన్







**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ఉద్దాన ప్రాంతము లో ఎన్టీఆర్ బరోసా ఫెన్సన్ కోసము బాధితులు ఎదురు చూస్తున్నారూ. బాదితులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. పోయిన ప్రభుత్వము చివరిలో వృద్ధులకు అందించాల్సిన ఫెన్స్ న్ పథకము అమలు చేయలేదు. కొత్తగా కొలువు తీరిన కూటమి సర్కారు అధికారము లోకి వచ్చి రెండేళ్లు పూర్తి అవుతున్న ఎన్టీఆర్ బరోసా ఫెన్సన్ కోసము పట్టించుకోవడం లేదని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు నాడు ఆయనా అర్హులు అయినా వృద్ధులకు ఎన్టీఆర్ బరోసా ఫెన్సన్ అందిస్తారని ఎదురు చూసిన బాధితులకు నిరాశే మిగిలిందని వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడు పదులు దాటుతున్న వయో వృద్ధులకు ఎన్టీఆర్ బరోసా ఫెన్సన్ కోసము బాధితులు ఎదురు చూస్తూ న్నారు. కొత్త ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. వైసీపీ ప్రభుత్వంలో చివరి సంవత్సరం కొత్తవి ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటి గురించి పట్టించుకోలేదు. దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మూడు నెలల క్రితం కొత్త ఫెన్సన్లు వస్తాయని తెలుగు దేశము సోషల్ మీడియాలో వార్తలు వైరల్ చేశారు. దీనితో బాదితులు అవసరమైన పత్రాలు తయారు చేసుకున్నారు. ఆ పత్రాలు తీసుకొని సచివాలయాలు చుట్టు తిరిగారు. కొత్త ఫెన్సన్లు వస్తాయని ఆశతో బాధితులు ఎదురు చూస్తూ న్నారు.. ఇప్పటికైన ఎన్టీఆర్ బరోసా ఫెన్సన్ కోసము బాధితులకు న్యాయము చేయాలని బాదితులు కోరుతున్నారు..

# ఆంధ్రా టూ వల్లభి నే లకొండపల్లికి తరలుతున్న అక్రమ ఇసుక

● నిత్యం కొనసాగుతున్న పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ అధికారులు





**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి ఏప్రిల్ 21:**ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండల పరిధిలో ఇసుక మాఫియా రెచ్చిపోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఆంధ్ర రాష్ట్రంలోని వత్సవాయి మండలంలోని పలు గ్రామాల నుండి ముదిగొండ మండలం వల్లభి కేంద్రంగా ఓ బడా బాబు ఎటువంటి అనుమతులు లేకుండా నిత్యం నేలకొండపల్లి మండలం తో పాటు ముదిగొండ మండలంలో పలు గ్రామాలకు నిబంధనలకు విరుద్ధంగా సరఫరా చేస్తున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తూ ట్రిప్పుకు 6000 నుండి 6500 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు కొందరు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో సదరు బడా బాబు పై పలు మార్లు కేసులు నమోదైనట్లు తెలిసింది. అయినప్పటికీ గత రెండు నెలల నుండి విచ్చలవిడిగా ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నట్లు పలువురు మండలాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ మైనింగ్ పోలీస్ అధికారులు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా కొనసాగుతున్న ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి





**రాయికల్ :ఏప్రిల్ 21 (ప్రజావాణి):**ప్రభుత్వ ఆదేశాల మేరకు “ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక”లో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమం లో భాగంగా మంగళవారం ప్రభుత్వ ఉపాధ్యాయులు రాయికల్ మండలంలోని అయోధ్య, కుమ్మరిపెల్లి,ఉప్పుమడుగు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ఈ గ్రామాలలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన విద్యార్థులను తప్పనిసరిగా బాలికల ఉన్నత పాఠశాల, రాయికల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను కోరారు. బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, భద్రతా చర్యలు గురించి ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలు మరియు నాణ్యమైన విద్య గురించి వివరించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, నోటు బుక్కులు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం మాత్రమే కాకుండా, వచ్చే విద్యా సంవత్సరం నుండి అల్పాహారం మరియు పాలను కూడా అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని వెల్లడించారు ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన,అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఆధునిక పద్ధతులతో బోధన అందిస్తున్నారని, డిజిటల్ తరగతులు, స్మార్ట్ క్లాస్‌లు, విద్యార్థి కేంద్రిత బోధన విధానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో వ్యక్తిగత అభివృద్ధి, నైపుణ్యాల పెంపుదలకు కృషి చేస్తున్నారని వివరించారు. గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు మండల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించడం ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను మరింత పెంచిందని తెలిపారు. ఇది ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత కోచింగ్, కెరీర్ మార్గదర్శనం, స్కాలర్‌షిప్ అవకాశాలు, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ భద్రత, సౌకర్యాల పరంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ గౌడ్, మండలోజు రవీందర్, నాగరాజు, శ్రీకాంత్ గౌడ్, పద్మజ, వనిత, తిరుమల అయోధ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శైలజ, వనమాల ప్రవళిక, విట్టల్, ఉప్పుమడుగు ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు స్వరూప,శిరీష, రాజేశం, లావణ్య, కుమ్మరిపెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం దేవస్థానంలోని శంకర జయంతి



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 21( ప్రజావాణి)** వైశాఖ శుద్ధ పంచమి సందర్భంగా ఈ రోజు ( 21.04.2026) ఆదిశంకరుల వారి జయంతి ఉత్సవం నిర్వహించబడింది. ఈ జయంతి ఉత్సవంలో భాగంగా ఫాలధార – – పంచధారల వద్ద గల శంకరమందిరంలో ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి. ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ ఆలయ అర్చకులు, వేదపండితులు మహాగణపతిపూజను నిర్వహించారు. తరువాత వేదమంత్రాలతో చంద్రమౌళీశ్వరస్వామివారికి, శ్రీ శారదాదేవికి, శంకరులవారికి విశేషంగా అభిషేకం జరిపించబడింది. పంచామృతాలతోనూ, వివిధ ఫలరసాలతోను, పుణ్యజలంతోను ఈ అభిషేకం ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. తరువాత పుష్పార్చన, మహానివేదనలను జరిపించడం జరిగింది..కాగా ఆదిశంకరులవారికి, శ్రీశైలక్షేత్రానికి చాలా దగ్గరి సంబంధం ఉంది. శంకరులవారు శ్రీశైలంలోని ఫాలధార -- పంచధార వద్ద కొంతకాలం తపస్సు చేసి ఇక్కడే తమ శివానందలహరి గ్రంథాన్ని రచించారు. ఈ శివానందలహరిలో శ్రీశైలక్షేత్రాన్ని, శ్రీభ్రమరాంబా మల్లికార్జునులను స్తుతించారు. అదేవిధంగా శంకరులవారు యోగతారావళి అనే గ్రంథంలో శ్రీశైలంలోనే సమాధిని పొందాలని అభిలషించారని చెప్పబడుతోంది. ఈ పూజా కార్యక్రమాలలో పర్యవేక్షకులు గంజి రవి, అర్చకస్వాములు, వేదపండితులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీరూ.4.61 కోట్ల

- డంపింగ్ యార్డ్ రద్దు వరకు పోరాటం కొనసాగుతుంది
- పథకాల పేర్లు మార్చినా పర్లేదు పేదల పథకాలునిలిపివేయొద్దు
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి







**జమ్మికుంట ఏప్రిల్ 21 (ప్రజావాణి)** హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో 461 మంది లబ్ధిదారులకు రూ.4,61,53,473 విలువైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చాయని అన్నారు. పథకాల పేర్లు మార్చినా పర్లేదు కానీ పేదలకు మేలు చేసే పథకాలను నిలిపివేయడం సరికాదని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆడబిడ్డల భవిష్యత్తు కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం ఇవ్వాలి అని ప్రభుత్వం కోరారుగతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు, ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్లు అందించి పేద కుటుంబాలకు పెద్ద ఎత్తున సహాయం చేసినట్లు గుర్తు చేశారు అలాంటి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలని కోరారుఅదే విధంగా హుజురాబాద్‌లో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ప్రజల ఆరోగ్యం పర్యావరణం జీవన విధానం తీవ్రంగా దెబ్బతింటుందని అన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు అయ్యే వరకు ప్రజలతో కలిసి ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు నాయకులు అధికారులు లబ్ధిదారులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 21:**కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీ కాంతారావు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వధూవరుల కుటుంబ సభ్యులతో కలిసి వారి ఆనందాన్ని పంచుకున్నారు..వధూవరుల దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు..

## తుమ్మల నాగేశ్వరరావుని విమర్శించే అర్హత పువ్వాడ అజయ్ కు లేదు..

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం టౌన్ ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 21:**...వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మండిపడ్డారు..తుమ్మల నాగేశ్వరరావు ను విమర్శించే నైతిక హక్కు ఆయన కు లేదన్నారు..పువ్వాడ అజయ్ కుమార్ తన రాజకీయ జీవిత చరిత్ర తెలుసుకోవాలని ఆయన హితవుపలికారు..అజయ్ కుమార్ మొదట సీపీఐ పార్టీ అని ఆ తర్వాత వైయస్సార్ సీపీలో చేరారన్నారు..అందులో నుంచి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరి అసెంబ్లీ టిక్కెట్ తెచ్చుకుని గెలిచి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరింది నిజం కాదా అని ప్రశ్నించారు..మూడెకరాల భూమిని 59 జీవోని అడ్డం పెట్టుకుని రెగ్యులరైజ్ చేసుకున్నాడని ఆయన విమర్శించారు..మెడికల్ కాలేజ్ కోసం నిన్ను ఓట్లేసి గెలిపించిన ప్రజలను నట్టేట ముంచి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన విషయం అందరికీ తెలిసిందే అని ఆయన అన్నారు.. మంత్రి పదవి కోసం సొంత పార్టీ వారిని ఓడించింది అజయ్ కుమార్ అని ఆయన ఆరోపించారు..ఆనాడు ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రమ్మంటే తుమ్మల నాగేశ్వరరావు వచ్చారని ఆయన అన్నారు..తెలుగుదేశం పార్టీలో ఉండి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం ఆయన పనిచేసారన్నారు..కేసీఆర్ తన అవసరం కోసం తుమ్మల నాగేశ్వరరావు ఓడిపోయిన పార్టీ లో చేర్చుకుని మంత్రి పదవి ఇచ్చారని ఆయన తెలిపారు.. తర్వాత కాలంలో తుమ్మల నాగేశ్వరరావు ను ఓడించి నువ్వు మంత్రి పదవి పొందిన విషయం జిల్లా ప్రజలకు తెలుసాన్నారు.. నీలాగా ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేయించుకోవడం, మెడికల్ కాలేజ్ లు తెచ్చుకోవడం, కాంట్రాక్టర్లను బెదిరించలేదని ఆయన చెప్పారు..జిల్లా అభివృద్ధి కోసం ఏ పార్టీ లో ఉన్న పని చేస్తున్నరన్నారు..యూరియా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలియని అజ్ఞాని పువ్వాడ అజయ్ కుమార్ అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు..కేంద్ర ప్రభుత్వం సరిపడా యూరియా అందించప్పటికీ ఒక యాప్ పెట్టి రైతులకు యూరియా అందించారన్నారు..ఈ సంవత్సరం వరి,మొక్కజొన్న అధికంగా పండింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు..ఖరీఫ్ సీజన్లో అరవై లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఆయన తెలిపారు..ఇప్పుడు ఖమ్మం జిల్లాలో ముప్పై సెంటర్ల ద్వారా మొక్కజొన్న రోజుకు పది వేల క్వింటాళ్ల కొనుగోలు చేసేది కనిపించడం లేదా అని ఆయన మండిపడ్డారు..ఒకరిని విమర్శించే ముందు తన రాజకీయ చరిత్ర తెలుసుకోవాలని ఆయన విమర్శించారు..తుమ్మల నాగేశ్వరరావు అనుభవం అంత వయస్సు నీకు లేదు అయిన ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు మారావు,భవిష్యత్తు లో ఇంకెన్ని మారుతావో అని ఆయన అన్నారు..నీ అక్రమ సంపాదన కోసం పార్టీ లు మారుతున్నావని ఆయన దుయ్యబట్టారు..ప్రజలు ఒకసారి బుద్ధి చెప్పారని మళ్లీ బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఖమ్మం ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు...

## కక్కులూరు గ్రామంలో ఘనంగా మైసమ్మ బోనాలు

- మాజీ సర్పంచ్ మమత జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు







**షాబాద్, ఏప్రిల్ 21( ప్రజావాణి):**షాబాద్ మండల పరిధిలోని కక్కులూరు గ్రామంలో మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సాగింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. ఉదయం నుంచే మహిళలు సంప్రదాయ వేషధారణలో బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా వచ్చారు. డప్పుల మోగింపు, పోతరాజుల ఆటలు, యువతీ యువకుల నృత్యాలతో గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామంలో ఐక్యతకు, సంప్రదాయాలకు ప్రతీకగా మైసమ్మ బోనాలు నిలుస్తాయని తెలిపారు. భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణ గౌడ్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు చట్టాలపై అవగాహన అవసరం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య





**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 21 సంగారెడ్డి జిల్లా హత్నూర** సంగారెడ్డి జిల్లా హత్నూర గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహ చట్టంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ, పిల్లల హక్కులు, భద్రత కోసం ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పాక్సో చట్టం ద్వారా బాలలపై జరిగే లైంగిక నేరాలకు కఠిన శిక్షలు అమలు అవుతున్నాయని వివరించారు. అలాగే డొమెస్టిక్ వైలెన్స్ చట్టం ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని తెలిపారు. సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ వేధింపులు, ఆన్లైన్ మోసాల పట్ల మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అన్యాయం జరిగినా భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వృద్ధుల సంరక్షణ బాధ్యత కుటుంబ సభ్యులదేనని, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. గ్రామస్థులందరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. ఏదైనా న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హత్నూర పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం నుండి మార్కాపురం డిపో బస్సు తుమ్మల బయలు దగ్గర బస్సు బోల్తా





**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు ఏప్రిల్ 21 (ప్రజావాణి)**

శ్రీశైలం నుండి దోర్నాల వెళుతున్న మార్కాపురం డిపో తుమ్మల బయలు దగ్గర బస్సు బోల్తా పడి ఎవరికి ఎటువంటి గాయాలు తగలకుండా బయటపడ్డారు బస్సు అద్దాలు పగిలి డ్యామేజ్ అయినాయి ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు

## సనాతన ధర్మ రక్షకుడు జగద్గురు ఆదిశంకరుడు



**పలాస ప్రజావాణి ప్రతినిధి :** సనాతన ధర్మ రక్షకుడు జగద్గురు ఆదిశంకరుడు అని క్రీస్తు శకం 8వ శతాబ్దంలో భారత దేశంలో ప్రతి ఆధ్యాత్మిక ప్రాంతంలో సనాతన వైభవమును చాటేందుకు నాలుగు పర్యాయలు పాటించారని వక్తలు అన్నారు పలాస మండలం రెడ్డి కోట సమీపంలోని తోటలో జై జగన్నాథ్ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలను నిర్వహించారు ఆదిశంకరాచార్యుడు సనాతన ధర్మ ఉద్ధరణకు చేసిన సేవలు అద్వైత సిద్ధాంత భావాలు ఆయన రాసిన మహాభాష్యంపై బ్రాహ్మణ సభ్యులు వివరించారు విద్యార్థులకు పలు సంస్కృత శ్లోకాలను సభ్యులు వివరించి ఆదిశంకరుడుకు నివాళులర్పించారు కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బాబురావు పండా, సభ్యులు కామేశ్వరరావు పండా, రాఘవ పండా విద్యార్థులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం సర్కార్ కు 24 గంటల డేడ్ లైన్1

- డంపింగ్ యార్డు రద్దు కొరకు బిజెపి పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు
- కరీంనగర్ భాజపా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి





**జమ్మికుంట ఏప్రిల్ 21 (ప్రజావాణి):**డంపింగ్ యార్డు రద్దు కొరకు హుజురాబాద్ పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోనట్లయితే నిరసన కార్యక్రమాలకు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగిందిడంపింగ్ యార్డ్ వద్దని ప్రజలు గగ్గోలు పెడుతున్న ప్రభుత్వానికి కనిపించడం లేదావినిపించడం లేదాహుజురాబాద్ ప్రజలపై ఎందుకింత కక్షనెలరోజులైనా ప్రభుత్వం స్పందించక పోవడానికి కారణం ఏంటిహుజురాబాద్ రూరల్ మండలం సిర్సపల్లి శివారులో డంపింగ్ యార్డు రద్దు విషయంలో ప్రభుత్వం నుంచి 24 గంటల్లో స్పష్టమైన ప్రకటన రాకపోతే ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వము డంపింగ్ యార్డ్ రద్దు నిర్ణయంపై పై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి 24 గంటల డెడ్ లైన్ విధిస్తున్నామని ఈలోగా కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, స్పష్టమైన ప్రకటన చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# డి ఆర్ డి ఓ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి స్థానిక మహిళ శక్తి పెట్రోల్ బంకు ఆకస్మిక తనిఖీ

**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 21 సంగారెడ్డి జిల్లా:**ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ( డి ఆర్ డి ఓ ) ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి స్థానిక మహిళా శక్తి పెట్రోల్ బంక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పెట్రోల్ బంక్‌లో అందిస్తున్న సేవలను, నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా ప్రజలకు అందుబాటులో ఉన్న టాయిలెట్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, అవి ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా, పెట్రోల్ బంక్‌కు సంబంధించిన రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల వివరాలు తదితర పుస్తకాలను పరిశీలించి, అన్ని వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. పెట్రోల్ బంక్ లావాదేవీలను సమగ్రంగా పరిశీలించి, పూర్తి స్థాయి రీకన్సిలియేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా



పరిశుభ్రత, పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణ చాలా కీలకమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి సంస్థపై ఉందని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.





## బిజెపి పార్టీ పట్టణ ఎస్సి మోర్చా అధ్యక్షులుగా పుల్లూరి ప్రశాంత్ ఎస్టి మోర్చా అధ్యక్షులుగా లోకిని రాజేష్ ఎన్నిక





**జమ్మికుంట ఏప్రిల్ 21( ప్రజావాణి)ద:**జమ్మికుంట పట్టణంలోని బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట ఎస్సీ మోర్చా ఎస్టి మోర్చా అధ్యక్షులుగా పుల్లూరి ప్రశాంత్ లోకిని రాజేష్ లను నియమించారుఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ వార్డ్ బూత్ అధ్యక్షులుగా ఉన్న నన్ను ఈ రోజు పట్టణ అధ్యక్షులుగా నియమించబడ్డాను. నా పై నమ్మకంతో ఈ పదవి ఇచ్చి సహకరించిన జిల్లా అధ్యక్షులు కృష్ణరెడ్డి కి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు అన్న కి మాజీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు శనిగరపు రవికి వృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూన్నాను. అలాగే పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడీ ఉంటాను అని ముఖ్యంగా ఎస్సిలకు ప్రజా సేవలో నిర్దిష్టంగా ఉంటాను అని పేర్కొన్నారు టౌన్ లో ఉన్న అన్ని కులాలకు కేంద్రం నుంచి విడుదల చేసిన పథకాలను ఇంటింటికి ప్రచారం చేస్తానని ప్రమాణ స్ఫూర్తిగా తెలియజేస్తున్నాను.

# జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం..

- శాంతిభద్రతల పరిరక్షణలో శ్రమిస్తున్న పోలీస్ సిబ్బంది
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 21:**జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ సాధించిన పురోగతిని,సిబ్బందికి అందించిన రుణ సదుపాయాలను మరియు ఇతర సంక్షేమ ఫలాలను కార్యనిర్వాహక సభ్యులు ఎస్పీ కి వివరించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ. అహర్నిశలు శాంతిభద్రతల పరిరక్షణలో శ్రమిస్తున్న పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబాల సంక్షేమం కోసం జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆర్థిక సహాయంగా నిలుస్తుందని కొనియాడారు. సిబ్బంది పిల్లల చదువుల కోసం మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేయడం,అత్యవసర పరిస్థితుల్లో సభ్యులకు తక్షణ రుణాలు మంజూరు చేయడం, విధి నిర్వహణలో అకాల





మరణం సంభవించినప్పుడు బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక భరోసా కల్పించడం వంటి కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే పదవీ విరమణ పొందిన సభ్యులకు గౌరవప్రదంగా ఆర్థిక బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. కార్యనిర్వాహక సభ్యులు ఎప్పటికప్పుడు సమావేశమై సరైన ప్రణాళికలు రూపొందించాలని ఎస్పీ ఆదేశించారు. పారదర్శకమైన పాలనతో



క్రింది స్థాయి నుండి ఉన్నతాధికారి వరకు ప్రతి ఒక్కరికీ సమన్యాయం జరిగేలా చూడాలని పిలుపునిచ్చారు మరియు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సిబ్బందికి అండగా నిలవడమే సొసైటీ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ బి.రాములు నాయక్,ఏఆర్ డీఎస్పీ వీరేశ్,ఆర్ఐ నాగరాజు,జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి. అశోక్,పలువురు ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు,సొసైటీ డైరెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## నల్లా నారాయణరెడ్డిహఠాత్ మృతితహసిల్దార్ వెంకట్ రెడ్డి తండ్రికి ఘన నివాళులు నేతల పరామర్శ

- నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు



**జమ్మికుంట ఏప్రిల్ 21 (ప్రజావాణి) :**జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి తండ్రి నల్లా నారాయణరెడ్డి హఠాత్ మరణం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే ప్రాంతంలో శోకచ్ఛాయలు అలుముకున్నాయిపెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రామానికి చేరుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యం చెప్పారువాసాల రామస్వామితో పాటు జమ్మికుంట పట్టణ కౌన్సిలర్లు ఏగిత అశోక్, పొనగంటి విష్ణు మాచర్ల రాజు పాతకాల అనిల్ గుర్రం పరుశురాం యట్ల అశోక్ కూతాడి తిరుపతి మారేపల్లి అజయ్ కుమార్ తదితరులు పాల్గొని నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## అడిషనల్ కలెక్టర్ పాండు చేతుల మీదుగా తొలి త్రైమాసిక చెక్కుల పంపిణీ





**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 21 సంగారెడ్డి** చెక్కుల పంపిణీనేతన్న భరోసా పథకంలో భాగంగా మంగళవారం రోజున సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నందు అడిషనల్ కలెక్టర్ పాండు చేతుల మీదుగా జిల్లా లోని 31 మంది చేనేత కార్మికులకు తొలి త్రైమాసికం కు సంబంధించిన రూపాయలు 97,500/- చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సహాయ సంచాలకులు హబీబ్ వెంకట రావు చేనేత మరియు జౌళి శాఖ ,జోగిపేట హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు వర్కల అశోక్ అభివృద్ధి అధికారి లలిత చేనేత మరియు జౌళి శాఖ మరియు సహాయ అభివృద్ధి అధికారి ప్రశాంత్ చేనేత మరియు జౌలిశాఖ, కార్యాలయ సిబ్బంది షరీఫ్ మరియు జోగిపేట మరియు నారాయణఖేడ్ చేనేత సంఘాలకు సంబందించిన చేనేత మరియు అనుబంధ కార్మికులు పాల్గొనడం జరిగింది. మా యొక్క చేనేత సహకార సంఘం కార్మికులకు ఇట్టి ప్రయోజనం కల్పించిన మంత్రి దామోదర్ రాజనరసింహా మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా యొక్క సంఘం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా సంఘ అధ్యక్షులు వర్కల అశోక్ తెలియచేయడం జరిగింది.

# శ్రీశైలం దేవస్థానంలోని నందీశ్వరస్వామికి విశేషపూజ

**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 21( ప్రజావాణి)**లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (21.04.2026) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యా సమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు



మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతుల తో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనల ను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# మిషన్ భగీరథ పథకంలో అవినీతి పై విచారణ చేయాలి

- అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని డిమాండ్.
- సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు.

**మునగాల , ఏప్రిల్ 21,ప్రజావాణి.**గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకంలో జరిగిన అవినీతి అక్రమాల పై సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలల్ పవార్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ ఇంటింటికీ మంచినీటిని అందించే ఉద్దేశంతో గత ప్రభుత్వం అమలు చేసిన మిషన్ భగీరథ పథకంలో గ్రామాల్లో ఓవర్ హెడ్





ట్యాంకులు, పైపులైన్లు,నల్లాలు వేయకుండానే బిల్లులు డ్రా చేశారని ఆరోపించారు. గ్రామాల వరకూ పైపు లైన్లను వేసినా గ్రామాల్లో మాత్రం పాత ఓవర్ హెడ్ ట్యాంకులు, పాత పైపు లైన్లకే లింక్ చేసినట్లు తెలుస్తోంది అని పలు గ్రామాలలో ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపులైన్లను వేయకుండానే వేసినట్లు బిల్లులు కూడా తీసేసుకున్నారని తద్వారా కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి అని అన్నారు. మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అక్కడ చేసిన పనులు, ఖర్చు చేసిన నిధుల పై విచారణ చేయాలని పేర్కొన్నారు. ఈ అవినీతి, అక్రమాలపై విచారణకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలల్ పవార్ విచారణకు ఆదేశించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు . అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,కలకోవ సర్పంచ్ మండవ వెంకటాద్రి, సిపిఎం మండల కమిటీ సభ్యులు దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ములుగురి సదయ్య ఏకగ్రీవం ఎన్నిక

**జమ్మికుంట ఏప్రిల్ 21 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదం మేరకుకరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ప్రకటించడం జరిగింది. నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలో నన్నుమోలుగూరి సదయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామకం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో నేను మొదటగా కాంగ్రెస్ బీఫామ్ ద్వారా2004 సంవత్సరం లో మోతుకుల గూడెం లో ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ లో నా ప్రస్తావన మొదలు



పెట్టడం జరిగింది. నేను గతంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించడం జరిగింది. నా యొక్క సేవలను పార్టీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించడం జరిగింది. నా నియామకం కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తుంది. నా నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు కి మా జమ్మికుంట పట్టణ మండల ముఖ్య నాయకులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులుగా డి రవి ప్రసాద్ నియామకం

- సమాజ నిర్మాణంలో భాగస్వాములమవుదాం



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఇది ఒక్కరో ఇద్దరో వళ్ళ అయ్యేది కాదని ఏదైనా ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరూ. అవలంబించుకోవాలని, అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదనే చందంగా ఉంది ప్రస్తుత సమాజం. ఇందుకు స్వచ్ఛంద సంస్థలు పుట్టుకు రావాలని అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎక్కడ చూసినా అవినీతి, ఎటుచూసిన స్వార్థ రాజకీయాలు కాబట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలను చైతన్యం చేయడమే లక్ష్యంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు అబ్దుల్ రహీం వనపర్తి జిల్లా అధ్యక్షులుగా డి రవిప్రసాద్ పై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన మహమ్మద్ అబ్దుల్ రహీం కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ బాధ్యతతో సమాజ శ్రేయస్సు కోసం ముందుకు సాగుతామని చట్టాలపై అవగాహన కల్పించే క్రమంలో అడుగులు ముందుకు వేస్తామని త్వరలోనే మండల, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి సంస్థ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా మీడియాతో ఒక ప్రకటనలో అధ్యక్షులు డి రవి ప్రసాద్ అన్నారు.

## వడదెబ్బ తగిలి బండారి రాజేష్ గౌడ్ మృతి

- మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ





**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 21:**మందమర్రి పట్టణ పాత బస్టాండ్ శాంతినగర్ కు చెందిన బండారి రాజేష్ గౌడ్ వడదెబ్బతో మృతి చెందడం జరిగింది. మృతుడు మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ మేనల్లుడు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మృతుడి కుటుంబాన్ని, పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ని పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది. వారి వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, ఓడ్నాల శ్రీనివాస్,బండి సదానందం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాయల



**ముదిగొండ ఏప్రిల్ 21 ప్రజావాణి**ముదిగొండ మండల పరిధిలోని వనం వారి కిష్టాపురం గ్రామం లో సొసైటీ ఆధ్వర్యంలో లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి రాంబాబు , మేడేపల్లి సొసైటీ మాజీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు, వనం వారి కిష్టాపురం గ్రామ సర్పంచ్ పర్నకోల సరళ రవీందర్ ,ఉపసర్పంచ్ గోపి,ముత్తారం సర్పంచ్ లంజపల్లి మమత ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి తిరపయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు పణితి పాపారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## గరిడేపల్లి కేజీబీవీ లో HPV వ్యాక్సినేషన్



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 21 :**గరిడేపల్లి మండల పరిధిలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో Hpv వ్యాక్సిన్ 14 సంవత్సరాల పిల్లలు 18 మందికి వ్యాక్సినేషన్ వేయడం జరిగినది ఈ వ్యాక్సినేషన్ గర్భసంచి ముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా పనిచేస్తుందని డాక్టర్ నరేష్ వివరించారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ శైలజ Mlhp సాయి ఏఎన్ఎం కవిత అంజలి ఆశా కార్యకర్తలు ఉపేంద్ర అంజమ్మ తదితరులు పాల్గొన్నారు

## 29 క్వింటాల PDS బియ్యం పట్టివేత



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 21** గరిడేపల్లి మండలం కాచవారిగూడెం లో 29 క్వింటాల PDS బియ్యం పట్టివేత ముగ్గురిపై కేసు నమోదు, గరిడేపల్లి SI చలికంటి నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం కాచవారిగూడెం గ్రామానికి చెందిన గుడిపాటి వెంకటేశ్వర్లు, గుడిపాటి కనకయ్య, ముప్పరపు రామయ్య లు అక్రమంగా ప్రభుత్వ చౌక్ ధరల దుఖానాలకు పంపే బియ్యాన్ని అక్రమంగా వారి ఇండ్లల్లో కలిగి ఉన్నారనే నమ్మదగిన సమాచారం రాగా, సిబ్బందితో యుక్తముగా కాచవారిగూడెం గ్రామానికి వెళ్ళి వారి ఇండ్లల్లో పరిశీలించి చూడగా బియ్యం లబించినందున సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారమిచ్చినాము, RI చెన్న కృష్ణ రెడ్డి గారు వచ్చి పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి వెంకటేశ్వర్లు నుండి 22 క్వింటలు, కనకయ్య నుండి 3 క్వింటాలు మరియు రామారావు నుండి 4 క్వింటాల బియ్యం స్వాదీనపర్చుకొని కేసు నమోదుపర్చనైనది.

## శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శంకర జయంతి మహోత్సవం.



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 21:**గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో గల శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో "శంకర జయంతి" మహోత్సవం అత్యంత వైభవంగా గ్రామంలోని భజన మండలి సభ్యులు నిర్వహించారు వైశాఖ శుద్ధ పంచమి ఆది శంకరాచార్యుల వారి జన్మదినోత్సవం సందర్భంగా స్వామివారికి అర్చన అలంకరణ భజన కార్యక్రమం స్థానిక దేవాలయంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర భజన బృందం, శ్రీరామ భజన బృందం, శ్రీ సీతారామాంజనేయ భజన బృందం అధ్యక్ష ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి మరియు సభ్యులు భక్తులు పాల్గొన్నారు. దేవాలయం కమిటీ వారు పూజా కార్యక్రమాలు సహాయ సహకారాలు అందించారు

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన - కలెక్టర్





**చిలుకూరు, ఏప్రిల్ 21 (ప్రజావాణి):**చిలుకూరు మండలం లోని సీతారామపురం గ్రామ గుట్టల్లో ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం చిలుకూరు వద్ద నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులు, విద్యార్థులు ఉండేందుకు డార్మెట్రీ, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, ఎంట్రన్స్ గ్రౌండ్, క్రికెట్ గ్రౌండ్, త్రాగునీరు, ఆట స్థలాలలను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీర్, కాంట్రాక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత ఉందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ ధ్రువ కుమార్, గుత్తేదారులు, ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై విచారణ చేసిన డిఎల్పిఓ అనిత.





**కొండాపూర్ (ప్రజావాణి) ఏప్రిల్21:**మునిదేవునిపల్లి గ్రామపంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం జరిగిందంటూ గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించి గ్రామంలో పీర్లబాయి రిపేర్ పేరిట రూ. 7.25 లక్షలు పనులు చేయకుండానే డ్రా చేశారన్న ఆరోపణలపై మంగళవారం డీఎల్పీఓ అనిత, ఎంపీడీవో వేణుగోపాల్ గ్రామ పంచాయతీకి చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరిగాయా లేదా అన్నదానిపై ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలనకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డీఎల్పీఓ అనిత మాట్లాడుతూ, రికార్డులను పరిశీలించి పూర్తి నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందజేస్తామని తెలిపారు.

# పలాస జంట పట్టణాల్లో ప్లాస్టిక్ నిషేధము నీరుగారి పోతుంది

- అధికారులకు భారీగా హిరణ్యాలు ఇస్తూ అక్రమ ప్లాస్టిక్ అమ్మకాలు
- కమీషనర్ శ్రీనివాస్ కొత్తగా వచ్చి నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలు పై ఉక్కు పాదము మోపారు.
- అక్రం ప్లాస్టిక్ అమ్మకాలపై మౌనము పై అనుమానాలు వ్యక్తము అవుతున్నాయి.
- పలాసకు భారీగా దిగుమతి అవుతున్న నిషేధిత ప్లాస్టిక్
- రాజస్థాన్ వాసులు కొందరు సహాయం తో పలాస కోట్లల్లో నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలు
- ముడుపులు ఇస్తూ మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతున్న ప్లాస్టిక్ బిజినెస్
- చూసి చూడమట్టుగా మున్సిపాలిటీ అధికారులు









**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా లోని డివిజను కేంద్రమైనా పలాస జంట పట్టణాల్లో నిదేదిత ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పలాస లో వ్యాపారము కోసము కొందరు రాజస్తానీయులు సహకారము తో పలాస లోని కొందరు కలిసి సింగల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. కొత్త కమిషనర్ వచ్చినా కొత్తలో అక్రమ ప్లాస్టిక్ గౌడన్లుకు పై చర్యలు తీసుకున్నారు. అంతే కొన్ని వారాలు మాత్రమే ఇక్కడ అక్రమ ప్లాస్టిక్ నిషేధము పై చర్యలు తీసుకున్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఏమి జరిగిందో కానీ పలాస జంట పట్టణాల్లో నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అయన అధికారులు జోక్యం చేసు కోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు.వారానికి రెండు లారీలు వేకువ జామున నిదేదిత ప్లాస్టిక్ ఇక్కడకు దిగుమతి జరుగుతుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం చూసి చూడమట్టుగా ఉన్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైన అధికారులు జోక్యం చేసుకొని పలాస జంట పట్టణాల్లో నిదేదిత ప్లాస్టిక్ అమ్మకాలను అరికట్టాలని ఇక్కడ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మందమర్రి రైల్వే స్టేషన్ లోని ప్రధాన సమస్యలను తీర్చండి


- ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కి వినతి పత్రం
- వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 21:**వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం రోజున పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ నివాసంలో వారిని కలిసి మందమర్రి రైల్వే స్టేషన్ లోని ప్రధాన సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. మందమర్రి రైల్వే గేట్ సమీపంలో అండర్ బ్రిడ్జి గత ఐదు సంవత్సరాల నుంచి కొనసాగుతూనే ఉంది. ఇప్పటివరకు బ్రిడ్జి పనులు పూర్తికాలేదు, రైల్వే మెయిన్ లైను మూడవ లైను వేసి నందున రైల్వే గేటు మూసి వేయబడినది, గేటు మూసి వేయబడినందున నార్లాపూర్ ఊరు రామకృష్ణాపూర్ మందమర్రి ప్రజలకు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అండర్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి అయ్యేవిధంగా రైల్వే ఉన్నత అధికారులతో మాట్లాడి ప్రజలకు అండర్ బ్రిడ్జి రవాణా సౌకర్యం కల్పించగలరు. మందమరి రైల్వే స్టేషన్ లో రామగిరి ప్యాసింజర్ కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్ టతెలంగాణఊ, సింగరేణి ప్యాసింజర్ రైళ్ల ప్రయాణికుల సౌకర్యార్థం నిలుపుదల చేయగలరు. మందమరి రైల్వేస్టేషన్లో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి మూడో లైన్ వరకే పరిమితం చేశారు దానిని పూర్తిగా నాలుగో లైన్ పై నుండి మందమరి పోయే ప్రయాణికులు సౌకర్యార్థం పూర్తిగా నిర్మించగలరు. నూతనంగా నిర్మిస్తున్న మందమర్రి రైల్వేస్టేషన్లో వికలాంగుల,వృద్ధుల సౌకర్యార్థం లిఫ్ట్ సౌకర్యం కల్పించగలరు. మందమర్రి రైల్వే స్టేషన్ లో టికెట్ బుకింగ్ కౌంటర్ ఇరువైపులా ఏర్పాటు చేయగలరు. పై విషయాలు సామాజిక దృక్పథంతో ఆలోచించి ప్రజల సౌకర్యార్థం పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేయగలరని ఎంపీ ని కోరడం, వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# కొత్త బొగ్గు అమ్మకం విధానంలోనూ ప్రభుత్వ సంస్థలు సత్తా చాటాలి

- కోల్ ఎక్స్ఛేంజ్ అమ్మకం విధానంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- తక్కువ ధరకు బొగ్గు విక్రయించి మార్కెట్లో నిలదొక్కుకోవాలి
- దేశవ్యాప్త బొగ్గు గనుల పనితీరుపై సమీక్ష
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సూచనలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి






**హైదరాబాద్/మన ప్రజావాణి (ఏప్రిల్ 21):** భారతదేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో ప్రతీ ప్రభుత్వ సంస్థ కూడా బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పోటీ మార్కెట్లో నిలదొక్కుకునేలా కృషి చేయాలని, సింగరేణి సంస్థ కూడా ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని, నాణ్యతా ప్రమాణాలు పెంచుకొని ముందుకు సాగాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజు కొత్త ఢిల్లీ నుంచి ఆయన దేశవ్యాప్త బొగ్గు కంపెనీల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బొగ్గు వినియోగదారులు తమకు నచ్చిన చోట, నచ్చిన గ్రేడు బొగ్గును పొందే విధంగా, నేషనల్ కోల్ ఎక్స్ఛేంజ్ ద్వారా బొగ్గు అమ్మకపు విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని, కనుక ప్రభుత్వ సంస్థలు పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి బొగ్గు నాణ్యతా పాటించడం అత్యవసరమన్నారు. ఉత్పత్తి వ్యయం తగ్గించుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, తద్వారా తమ బొగ్గు మార్కెట్లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణిపై కూడా సమీక్షిస్తూ, నేటి పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి సింగరేణి సంస్థ నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మడానికి కృషి చేయాలని, అలాగే కొత్త గనులను చేపడుతూ నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సింగరేణి తరపున సమీక్షలో పాల్గొన్న సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ఈ ఏడాది ఐదు కొత్త ఓపెన్ కాస్ట్ గనుల ప్రారంభానికి అవసరమైన అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఇల్లందులోని జేకే ఓసీ, మణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్టెన్షన్, రామగుండం ఓపెన్ కాస్ట్ 1ఫేజ్ 3, గోలేటి ఓసీ, ఆర్కే ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయన్నారు. వీటికి అటవీ, పర్యావరణ శాఖల అనుమతులు అవసరమై ఉన్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ వినియోగదారులకు మరింత నాణ్యమైన బొగ్గును అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎండాకాలం బొగ్గు నిల్వలు లేకుండా రవాణా పెంచుతున్నట్లు వివరించారు. కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ (సిఏ) భూమి అందుబాటులో లేనందున, సింగరేణిలో కొత్తగనులను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు వీలుగా సింగరేణి సంస్థకు సీపీఎస్యూ హోదా అవసరమై ఉందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి భవన్ నుంచి సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), తిరుమలరావు (ఈ అండ్ ఎం), ఈడీ(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్‌లో కార్మిక ర్యాలీకి అనుమతి

**మా సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 21 సంగారెడ్డి జిల్లా:**జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి విడుదలైన ప్రెస్ నోట్ ప్రకారం, మే డే (మే 1) సందర్భంగా 2026 సంవత్సరానికి సంబంధించిన కార్మికుల ర్యాలీకి అనుమతి మంజూరు చేశారు. ఈ ర్యాలీ మే 1న ఉదయం ప్రారంభమై జిల్లా ప్రధాన కేంద్రంలో నిర్వహించబడనుంది. ప్రెస్ నోట్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, ర్యాలీలో పాల్గొనే కార్మికులు ఇండస్ట్రియల్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ ( ఐఎంఎస్ ) నిబంధనలు, అలాగే ఆల్ ట్రాఫిక్ కంట్రోల్ ( ఏటీసీ ) మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి. ర్యాలీ సమయంలో శాంతి భద్రతలు కాపాడేలా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ర్యాలీలో రాజకీయ పార్టీలు, సంఘాలు లేదా ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొనవచ్చని, అయితే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా ధ్వని కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 18 నుండి ఏప్రిల్ 27, 2026 వరకు అనుమతి పరిధిలో ఉంటుందని, ర్యాలీ మార్గంలో పోలీసు బందోబస్తు, వైద్య సేవలు, తాగునీటి సదుపాయాలు వంటి అవసరాలను సంబంధిత శాఖలు సమన్వయంతో నిర్వహించనున్నాయి. జిల్లా ప్రజలు, కార్మిక సంఘాలు ఈ ర్యాలీని శాంతియుతంగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

# అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్కృతి, సాహితీకి గుర్తింపుకు కృషి

**హైదరాబాద్ రవీంద్రభారతి వేదికగా పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానోత్సవం**

**తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహణ**





అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్కృతి, సాహిత్యం తో పాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలను మరింత ప్రపంచ వ్యాప్తం చేయడం తోపాటు తెలుగు ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ప్రతిభ గల వ్యక్తుల ప్రతిభాపాటవాలను ప్రపంచవ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడం కోసం తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ తెలిపారు.అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో వివిధ రంగాలలో విశేష కృషిచేసిన వారిని పలు పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీశంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్ర చారీ కత్రోజు, దైవజ్ఞ శర్మ, సూరేపల్లి విజయ ల తోపాటు విశిష్ట అతిథులుగా స్వరవాహిని విద్యా మందిర్ సంగీత శిక్షణాలయం చైర్మన్ సిహెచ్ ప్రసన్న లక్ష్మీ, శ్రీ లలిత నృత్యాలయం చైర్మన్ ఎం లలిత, సాఫ్ట్వేర్ రంగానికి చెందిన రంగ ప్రసన్న కుమారి, మువ్వ డ్యాన్స్ అకాడమీ కొండ్ర రమాదేవి, సన్నమూరి శ్రీనివాస్, రచయిత తూముల మణికోట రాజశేఖర్, గాయకులు కుందారం సంజయ్, జై భీమ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు జి ఉమాదేవి, జై భీమ్ పార్టీ లీగల్ అడ్వైజర్ మంజుల పూజారి, మాచవరం నరసింహ సాయి శ్రీనివాస్, దీపక్ లు, పలువురు అతిథులు హాజరై, అవార్డు గ్రహీతలకు, పురస్కారాలు ప్రధానం చేశారు. ఈసం దర్భంగా తెలంగాణ ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాలకు చెందిన వివిధ పురస్కారాలతో సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మాని ంచి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ విభాగంలో జిల్లా కు చెందిన పబ్లిక్ టివి జర్నలిస్ట్ గరిగే సుమన్ ను జాతీయ పురస్కా రంతో ఘనంగా సత్కరించి, జ్ఞాపక అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు, అవార్డు గ్రహీతలు, పలువురు వక్తులు మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడుతూ, వారి కృషిని అభినందించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# చాహల్ వద్దు.. కోహ్లి లాంటోడు కావాలి

**• బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా**

టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌తో తాను డేటింగ్ చేస్తున్నట్లు వచ్చిన వార్తలను బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా కొట్టిపారేసింది. ఇలాంటి వార్తలతో తాను విసిగిపోయానని అసహనం వ్యక్తం చేసింది. కలిసి డిన్నర్ చేసినంత మాత్రాన డేటింగ్ అంటూ ప్రచారాం చేస్తారా? అని మండిపడింది.యుజ్వేంద్ర చాహల్‌తో కలిసి షెఫాలీ బగ్గా ఉన్న వీడియో ఒకటి వైరల్ కావడంతో ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే పుకార్లు వెలువడ్డాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించిన షెఫాలీ బగ్గా.. తనకు చాహల్ వద్దని, కోహ్లీలాంటి అబ్బాయి కావాలని పేర్కొంది. ఇలాంటి చిన్న చూపుతో తాను విసిగిపోయానని పేర్కొంది. వాస్తవం ఏంటో తనకు, తన ఆత్మీయులకు తెలుసు అని పేర్కొంది. తనకు క్రికెటర్లతో డేటింగ్ చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. 'ఇది నా వృత్తి. నా ప్రొఫెషన్, వ్యక్తిగత జీవితాన్ని కలిపే ఉద్దేశం అస్సలు లేదు. అందుకే క్రికెటర్లతో డేటింగ్ చేసే ఆలోచన నాకు లేదు. నాకు విరాట్ కోహ్లీ లాంటి భాగస్వామి కావాలి. అతను ఎంత బిజీగా ఉన్నా అనుష్క పట్ల చూపించే ప్రేమ, అంకితభావం, ఆరాధన నాకు చాలా ఇష్టం. నా భాగస్వామి నాతో ఉన్నప్పుడు పూర్తిగా నాకే సమయం కేటాయించాలి. నాపైనే పూర్తి శ్రద్ధ పెట్టాలి. నా పార్ట్‌నర్‌కు లగ్జరీల కంటే ప్రేమించే మనసు,నన్ను కేర్ చేసే గుణం ఉంటే చాలు. ప్రస్తుతానికి ప్రేమ, పెళ్లి లాంటి విషయాల కంటే నా కెరీర్‌కే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాను. 'అని షెఫాలీ బగ్గా చెప్పుకొచ్చింది. ఐపీఎల్ లాంటి ప్రతిష్టాత్మక టోర్నీలకు యాంకర్‌గా వ్యవహరిస్తున్న షెఫాలీ.. త్వరలో బాలీవుడ్, సౌత్ ఇండియన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాల వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనుంది.





# చిక్కుల్లో యూసఫ్ పఠాన్

మహానగరం ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో జరిగిన ఒక చిన్న వివాదం చిలికి చిలికి గాలివానలా మారి, చివరకు పోలీసు కేసులకు దారితీసింది. టీమ్ ఇండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్ మామ, ఆయన కుమారుడు మరియు మరో బంధువు కలిసి ఒక వ్యక్తిపై, అతని కుటుంబంపై దాడి చేశారనే ఆరోపణలతో ముంబై పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ గొడవ రెండు రోజుల క్రితం ప్రారంభమైంది. ముంబైలో కురిసిన వర్షాలకు రోడ్లపై గుంతల్లో నీరు చేరింది. ఆ దారిలో వెళ్తున్న ఒక కారు, గుంతలోని నీటిని రోడ్డు పక్కన ఉన్న వ్యక్తిపై చిమ్మింది. ఈ చిన్న కారణంతో ఆగ్రహానికి గురైన నిందితులు, కారులో ఉన్న వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా ముదిరి పరస్పర దాడుల వరకు వెళ్లింది. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన బైకుల్లా పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా పోలీసులు పలు కీలక ఆధారాలను సేకరించారు.ఘటనా స్థలంలో ఉన్న సీసీటీవీ కెమెరాల ద్వారా నిందితులను స్పష్టంగా గుర్తించారు.దాడికి ఉపయోగించిన వెదురు కర్రలు, బేస్ బాల్ బ్యాట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 118(2), 115(2), 324, 352, 351(2), మరియు 3(5) కింద కేసులు నమోదు చేశారు.ప్రస్తుతం ముగ్గురిని అరెస్ట్ చేయగా, ఈ కేసులో మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం. నిందితులను కోర్టులో హాజరుపరిచినప్పుడు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు మరియు సీసీటీవీ ఫుటేజ్ తమ వద్ద బలంగా ఉన్నాయని పోలీసులు కోర్టుకు వివరించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచార పర్వం కొనసాగుతున్న తరుణంలో,ఒక సిట్టింగ్ ఎంపీ అయిన యూసుఫ్ పఠాన్ బంధువులు ఇలాంటి గొడవల్లో అరెస్ట్ కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రత్యర్థి పార్టీలు ఈ అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించే అవకాశం కనిపిస్తోంది.నగరాల్లో పెరుగుతున్న ట్రాఫిక్, ఒత్తిడి వల్ల చిన్న చిన్న కారణాలకే ప్రజలు విచక్షణ కోల్పోయి దాడులకు దిగడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డుపై వెళ్లేటప్పుడు సహనం పాటించకపోతే, అది ఎంతటి వారికైనా చట్టం ముందు నిలబెడుతుందని ఈ ఘటన మరోసారి నిరూపించింది. పోలీసులు పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు భారీ ఎదురుదెబ్బ



ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న యువ బ్యాటర్ ఆయుష్ మాత్ర గాయం కారణంగా ఐపీఎల్ 2026 మొత్తానికి దూరమయ్యాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ అధికారికంగా ధృవీకరిం చడంతో సీఎస్‌కే అభిమానులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. టోర్నీ కీలక దశకు చేరుకుంటున్న తరుణంలో ఇది జట్టుకు పెద్ద లోటుగా మారింది.ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆయుష్ మాత్రే బ్యాటింగ్ చేస్తుండగా కండరాల గాయానికి (హ్యామ్‌స్ట్రింగ్) గురయ్యాడు. క్రీజులో పరుగు తీస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిన ఆయుష్, నొప్పితో విలవిలలాడుతూ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ప్రాథమిక చికిత్స అనంతరం పరీక్షలు నిర్వహించిన వైద్యులు, గాయం తీవ్రత ఎక్కువగా ఉందని తేల్చారు. చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం తమ సామాజిక మాధ్యమ వేదిక ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. "ఆయుష్ మాత్రే ఎడమ కాలు కండరాల గాయం కారణంగా ఈ సీజన్ నుంచి తప్పుకుంటున్నాడు. అతను కోలుకోవడానికి కనీసం 6 నుంచి 12 వారాల సమయం పడుతుంది. ఈ క్లిష్ట సమయంలో అతనికి అండగా ఉంటాం, ఆయుష్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం" అని జట్టు యాజమాన్యం పేర్కొంది.ప్రస్తుత సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్, సంజూ శామ్సన్ ఓపెనర్లుగా వస్తుండగా, మూడో స్థానంలో ఆయుష్ మాత్రే నమ్మదగ్గ ఆటగాడిగా ఎదిగాడు. కీలక సమయాల్లో ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో అతను పోషించిన పాత్ర అమోఘం. ఇప్పుడు అతను అందుబాటులో లేకపోవడంతో, ఆ స్థానాన్ని భర్తీ చేసే సరైన ఆటగాడి కోసం కెప్టెన్, కోచింగ్ బృందం అన్వేషిస్తోంది. మిడిల్ ఆర్డర్‌లో అనుభవజ్ఞులైన ఆటగాళ్లపై ఇప్పుడు అదనపు భారం పడనుంది. ఆయుష్ స్థానంలో కొత్త ఆటగాడిని తీసుకునే అవకాశంపై సీఎస్‌కే ఇంకా స్పష్టత ఇవ్వలేదు. రీహాబిలిటేషన్ ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు మూడు నెలలు పట్టే అవకాశం ఉండటంతో, అతను వచ్చే దేశవాళీ సీజన్ నాటికి సిద్ధమవుతాడని భావిస్తున్నారు. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న చెన్నై జట్టుకు, ఈ మార్పులు ఏ మేరకు కలిసి వస్తాయో వేచి చూడాలి.

# క్రికెట్‌లో బిష్ణోయ్ గ్యాంగ్ కలకలం

క్రికెట్ ప్రపంచంలో మరో కలకలం రేగింది. పవిత్రమైన క్రీడగా భావించే క్రికెట్‌లో మాఫియా అడుగుపెట్టిందన్న వార్త క్రీడాభిమానులను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. టీ20 వరల్డ్ కప్ 2026 వేదికగా సాగుతున్న ఈ కుంభకోణంలో కెనడా జాతీయ జట్టు కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే ఇక్కడ విస్తుపోయే విషయం ఏమిటంటే... ఈ ఫిక్సింగ్ వెనుక భారత మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కోడై కూస్తోంది. ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ ఇప్పటికే రంగంలోకి దిగి విచారణను వేగవంతం చేసింది.కెనడియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ కథనం ప్రకారం.. జూలై 2025లో బ్రిటిష్ కొలంబియాలోని ఒక రెస్టారెంట్‌లో జరిగిన సంఘటన ఈ కుంభకోణానికి పునాది వేసింది. అక్కడ భోజనం చేస్తున్న కెనడా జాతీయ జట్టు స్టార్ ప్లేయర్ దగ్గరకు ఇద్దరు వ్యక్తులు వచ్చి, తాము బిష్ణోయ్ గ్యాంగ్ ప్రతినిధులమని పరిచయం చేసుకున్నారట. దిల్‌ప్రీత్ బజ్వాను జట్టులోకి తీసుకోవడమే కాకుండా, అతన్ని కెప్టెన్‌గా నియమించడానికి మద్దతు ఇవ్వాలని, లేదంటే అతని కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరించినట్లు సమాచారం. గన్ పాయింట్ బ్లాకులో పెట్టి బెదిరించి జట్టు కెప్టెన్‌ను మార్చడం క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి కావచ్చు. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా బౌలింగ్ చేసిన ఒక ఓవర్ విపరీతమైన అనుమానాలకు తావిచ్చింది. ఆ ఓవర్‌లో అతను అనూహ్యంగా పరుగులు ఇచ్చుకోవడం, బౌలింగ్ శైలి అనుమానాస్పదంగా ఉండటంతో ఐసీసీ అధికారులు అప్రమత్తమయ్యారు. స్పాట్ ఫిక్సింగ్ జరిగిందన్న బలమైన అనుమానంతో బజ్వా మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసి, అతనిపై విచారణ చేపట్టారు. ఈ క్రమంలోనే గ్యాంగ్‌స్టర్లతో అతనికి ఉన్న లింకులు బయటపడుతున్నాయి. జైలులో ఉంటూనే నెట్‌వర్క్ నడిపే బిష్ణోయ్, ఇప్పుడు క్రికెట్ బెట్టింగ్ మాఫియాలోకి కూడా ప్రవేశించాడని రిపోర్టులు చెబుతున్నాయి.కేవలం ఆటగాళ్లే కాకుండా, క్రికెట్ కెనడా ప్రెసిడెంట్ అరవిందర్ ఖోసా కూడా ఈ ముఠాకు సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దిల్‌ప్రీత్ బజ్వాను కెప్టెన్ చేయడంలో ఖోసా కీలక పాత్ర పోషించారని, ఇది కేవలం మ్యాచ్‌లు ఫిక్స్ చేసి డబ్బు సంపాదించడానికే అని కొందరు బోర్డు సభ్యులు ఆరోపిస్తున్నారు.

# ఐపీఎల్‌లో క్షుద్రపూజల కలకలం..



హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా ఒక వింత సంఘటన చోటు చేసుకుంది. సీఎస్‌కే బ్యాటర్ అవుట్ కావడానికి సరిగ్గా కొన్ని సెకన్ల ముందు, ఒక ఎస్‌ఆర్‌హెచ్ అభిమాని నిమ్మకాయతో ఏదో తంత్రం చేస్తున్నట్టుగా ఉన్న వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఇది చూసిన క్రికెట్ ఫ్యాన్స్ షాక్ అయ్యారు. దీనిపై చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం బీసీసీఐకి అధికారికంగా ఫిర్యాదు చేసినట్టు ఒక లేఖ కూడా బయటకు వచ్చింది. అయితే, ఆ లేఖ ఏఐ సృష్టించిన ఫేక్ లెటర్ అని తేలినా, చర్చ మాత్రం ఆగలేదు. ఈ వివాదంపై ఐపీఎల్ వ్యవస్థాపక చైర్మన్ లలిత్ మోదీ స్పందిస్తూ ఒక పెద్ద బాంబు పేల్చారు. సీఎస్‌కే లేఖ ఫేక్ కావొచ్చు కానీ, ఐపీఎల్‌లో క్షుద్రపూజలు జరగడం మాత్రం పచ్చి నిజమని ఆయన ట్వీట్ చేశారు. "గతంలో ఒక టీమ్ ఓనర్ ప్రత్యర్థి జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో ఇలాంటి పూజలు చేయించిన విషయం నాకు తెలుసు. 2011 సీజన్‌లోనే దీనిపై ఆధారాలతో సహా సదరు టీమ్ ఓనర్లను హెచ్చరించాను" అని మోదీ పేర్కొన్నారు. అంతేకాదు, ఈ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడింది ఎవరో త్వరలో తాను తీయబోయే సినిమా లేదా టీవీ సిరీస్‌లో బయటపెడతానని ఒక క్లిఫ్ హ్యాంగర్ ఇచ్చారు. క్షుద్రపూజల గోల ఇలా ఉంటే, మైదానంలో ఆట మాత్రం జోరుగా సాగుతోంది. శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం 11 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆరు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలతో వారు దుమ్మురేపుతున్నారు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆరు మ్యాచ్‌ల్లో మూడు గెలిచి నాలుగో స్థానంలో ఉండగా.. ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ కేవలం ఒకే విజయంతో పట్టికలో అట్టడుగున ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

# ప్యారడైజ్ కోసం రెండేళ్లు

## నటి కాయదు లోహర్ సంచలన నిర్ణయం

తెలుగు సినీ పరిశ్రమలో ఒకే సినిమాకు ఏళ్ల తరబడి సమయం కేటాయించడం అరుదైన విషయం. గతంలో బాహుబలి వంటి భారీ ప్రాజెక్ట్ కోసం అనుష్క శెట్టి తన కెరీర్‌లో ఐదు సంవత్సరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో యువ నటి కాయదు లోహర్ కూడా సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న 'ప్యారడైజ్' సినిమా కోసం కాయదు లోహర్ దాదాపు రెండేళ్లుగా మరే ఇతర ప్రాజెక్ట్‌కి కమిట్ కాకుండా పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే దృష్టి పెట్టింది. ఎదుగుతున్న హీరోయిన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పెద్ద రిస్క్‌గా సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల కాయదు లోహర్ నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అలాంటి సమయంలో కొత్త అవకాశాలను పక్కన పెట్టి ఒక్క ప్రాజెక్ట్‌పైనే ఆధారపడటం ఆమె కెరీర్‌కు సవాల్‌గా మారవచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ 'ప్యారడైజ్' ఆశించిన స్థాయిలో హిట్ కాకపోతే, దాని ప్రభావం ఆమె భవిష్యత్తుపై పడే అవకాశముంది. అయితే ఈ సినిమాలో కాయదు పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, నటనకు మంచి స్కోప్ ఉన్నట్టుగా తెలుస్తోంది. భావోద్వేగపూరిత సన్నివేశాల్లో తన ప్రతిభను చూపించే మంచి ఛాన్స్ ఆమెకు దక్కిందని సమాచారం. ఇదే కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కి అంత సమయం కేటాయించినట్లు తెలుస్తోంది. నాని వంటి ప్రతిభావంతుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం కూడా కాయదు కెరీర్‌కు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే, కాయదు లోహర్‌కు పెద్ద బ్రేక్ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పరిశ్రమలో వరుస సినిమాలు చేయడం కూడా నటీమణుల కెరీర్‌కు ముఖ్యమే. ఒకే ప్రాజెక్ట్‌పై ఎక్కువ కాలం ఆధారపడితే ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గతంలో 'సైజ్ జీరో' కోసం అనుష్క తీసుకున్న రిస్క్ తర్వాత ఆమె కొంతకాలం గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాయదు లోహర్ తీసుకున్న ఈ నిర్ణయం సక్సెస్ అవుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. 'ప్యారడైజ్' విడుదల తర్వాత ఆమె టాలీవుడ్‌లో టాప్ లీగ్‌లో చేరుతుందా అనే ప్రశ్నకు సమాధానం దొరకనుంది.






## జూన్ 11న డ్రాగన్ విడుదల

ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానున్న డ్రాగన్ చిత్రం కొత్త విడుదల తేదీని నిర్మాణ సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 11న విడుదల చేయనున్నట్లు తెలిపింది. తుఫాను తన లక్ష్యాన్ని కనుగొంది. 2027 జూన్ 11న థియేటర్‌లలో తుఫాను రావడం ఖాయం అంటూ కొత్త విడుదల తేదీతో పాటు ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. మొదట ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ భావించారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండడంతో దీన్ని ఈయేడాది జూన్ 25కు వాయిదా వేశారు. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు మిగిలిఉండడంతో ఇప్పుడు వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ప్రశాంత్ నీల్ మేకింగ్ విషయంలో ఎక్కడా రాజీపడకుండా దీన్ని రూపొందిస్తున్నారు. సినిమా ఆలస్యమైనా.. అభిమానులు కోరుకునేలా ఉండేలా చూస్తున్నారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. 'డ్రాగన్' అనే పేరు ప్రచారంలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ తన లుక్ మార్చుకున్నారు. బరువు తగ్గి నాజూగ్గా కనిపిస్తున్నారు. ఇటీవల తన జిమ్ ఫొటో విడుదల చేయగా అది వైరల్ అయింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## శివాజీ చరిత్ర ఆధారంగా రాజా శివాజీ

మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరగాథను వెండితెరపై ఆవిష్కరిస్తూ రితేష్ దేశ్‌ముఖ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'రాజా శివాజీ' చిత్రం ప్రస్తుతం దేశవ్యాప్తంగా సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ చారిత్రక చిత్రానికి రితేష్ దేశ్‌ముఖ్ స్వయంగా దర్శకత్వం వహిస్తుండగా, ఆయన భార్య జెనీలియా దేశ్‌ముఖ్ తన సొంత నిర్మాణ సంస్థ ముంబై ఫిల్మ్ కంపెనీ మరియు జియో స్టూడియోస్ భాగస్వామ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే భారీ విజువల్స్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఒక కీలకమైన ప్రతినాయక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం చేసిన పోరాటాన్ని, ఆయన సాహసాలను ఎంతో గ్రాండ్‌గా చూపించబోతున్న ఈ సినిమాను మరాఠీ మరియు హిందీ భాషల్లో ప్రధానంగా రూపొందించారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. గతంలో 'వేద్' వంటి భారీ విజయాలను అందుకున్న రితేష్-జెనీలియా కాంబో ఈ చారిత్రక చిత్రంతో మరోసారి బాక్సాఫీస్ వద్ద తమ సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు






## నేను మలయాళీని కాదు.. తమిళ అమ్మాయిని

తన మాతృభాష తమిళం అని మాత్రమే చెప్పానన్న పల్లవి

ఏ భాషను తక్కువ చేసే ఉద్దేశం తనకు లేదని వ్యాఖ్య

టాలెంట్, సహజమైన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న సాయి పల్లవి, ప్రస్తుతం బాలీవుడ్‌లో రణబీర్ కపూర్ సరసన 'రామాయణ' చిత్రంలో సీతగా నటిస్తూ బిజీగా ఉంది. అయితే, కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా, గతంలో తాను చేసిన ఒక వ్యాఖ్యను కొందరు వక్రీకరించడంపై తాజాగా ఆమె స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేసింది.

అసలు ఏం జరిగిందంటే... దాదాపు నాలుగేళ్ల క్రితం ఒక ప్రెస్ మీట్‌లో, "మీరు మలయాళీలు అయి ఉండి తమిళం ఇంత బాగా ఎలా మాట్లాడుతున్నారు?" అని ఒక రిపోర్టర్ ప్రశ్నించారు. దానికి సాయి పల్లవి సమాధానమిస్తూ, "నేను తమిళ అమ్మాయిని, మలయాళీని కాదు" అని స్పష్టం చేసింది. అయితే, రెండేళ్ల తర్వాత కొందరు ఈ మాటలను వక్రీకరించి, "మలయాళీ అని పిలిచినందుకు సాయి పల్లవికి కోపం వచ్చింది" అంటూ తప్పుడు ప్రచారం చేశారు.

ఈ ప్రచారంపై తాజాగా ఆమె స్పందిస్తూ.. "ఆ హెడ్‌లైన్ చూసి నేను షాక్‌కు గురయ్యాను. నేను అనని మాటలను నాపై మోపడం బాధాకరం. నేను కోయంబత్తూరులో పుట్టి పెరిగాను, నా మాతృభాష తమిళం అని మాత్రమే చెప్పాను. ఏ భాషను తక్కువ చేసే ఉద్దేశం నాకు లేదు" అని సాయి పల్లవి వివరణ ఇచ్చింది.

## 'సూర్య బి పాజిటివ్' చిత్ర టీజర్ విడుదల

కాళీ క్రాఫ్ట్స్ మరియు నిర్మలం డ్రామాస్ బ్యానర్లపై సుబ్బా మాధవరపు దర్శకత్వంలో రూపొందిన 'సూర్య బి పాజిటివ్' చిత్ర టీజర్ విడుదల వేడుక హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు కౌశిక్ పెగల్లపాటి (కిష్కింధపురి ఫేమ్), మురళీకాంత్ దేవసోత్ (దండోరా ఫేమ్) ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర టీజర్‌ను ఆవిష్కరించారు. చరణ్ పీసర్ల హీరోగా నటిస్తూ డైలాగ్స్ రాయడంలోనూ పాలుపంచుకున్న ఈ చిత్రంలో యానీ దయానా, దివ్య విశ్వకర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. టీజర్ ఆవిష్కరణ అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన మురళీకాంత్ దేవసోత్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఒక సినిమాను నిర్మించడం ఎంత కష్టమో తనకు తెలుసని, అమెరికాలో ఉద్యోగం చేస్తూనే సుబ్బా మాధవరపు ఇక్కడికి వచ్చి పట్టుదలతో ఈ సినిమాను పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. టీజర్‌లోని విజువల్స్, నటీనటుల ప్రతిభ సినిమాపై ఆసక్తిని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మరో అతిథి కౌశిక్ పెగల్లపాటి మాట్లాడుతూ, చరణ్ తనకు కాలేజీ జూనియర్ అని, హీరోగా గుర్తింపు తెచ్చుకోవాలనే తపన అతనిలో బలంగా ఉందని అన్నారు. టీజర్ ఎడిటింగ్ స్టైల్ చాలా ప్రత్యేకంగా ఉందని, ఒక సామాన్యుడి కథను వెండితెరపై ఆవిష్కరిస్తున్న తీరు ప్రేక్షకులను మెప్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరో చరణ్ పీసర్ల తన ప్రసంగంలో ఉద్వేగానికి లోనయ్యారు. గతంలో మూడు సినిమాలు చేసినా అవి విడుదల కాలేదని, ఈ నాలుగవ ప్రయత్నం ద్వారా నటుడిగా ప్రేక్షకుల నుంచి అర్హతను ఆశిస్తున్నానని తెలిపారు. నటి సుజాత దీక్షిత్ మాట్లాడుతూ, తన నిజస్వరూపానికి భిన్నంగా ఈ చిత్రంలో నిశ్శబ్దంగా ఉంటూ కళ్ళతో పలికించే పాత్రను దర్శకుడు తనతో చేయించారని తెలిపారు. హీరోయిన్లు యానీ దయానా, దివ్య విశ్వకర్మ తమకు తెలుగు రాకపోయినా చిత్ర బృందం ఎంతో సహకరించిందని, ఇదొక మంచి అనుభూతిని ఇచ్చిందని అన్నారు. బలగం సత్య, లిరిసిస్ట్ రాంబాబు గోసాల కూడా చిత్ర విజయానికి తమ ఆకాంక్షలను తెలియజేశారు. త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులను పలకరించనుంది.




## జైలర్-2 షూటింగ్ పూర్తి

సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'జైలర్ 2' సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ గురించి తాజాగా కీలక అప్‌డేట్ వెలువడింది. చిత్ర బృందం అధికారికంగా షూటింగ్ పూర్తయిందని ప్రకటించడంతో, అభిమానుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. షూటింగ్ పూర్తయిన సందర్భంగా చిత్ర యూనిట్ రజనీతో కలిసి కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరుపుకుంది. ఈ సందర్భంగా బయటకు వచ్చిన ఫోటోలు, వీడియోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి ప్రవేశించింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా పూర్తి చేస్తే, సినిమా అనుకున్న సమయానికి ముందే విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు చిత్ర బృందం అధికారిక విడుదల తేదీని ప్రకటించలేదు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com